# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 32, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 31- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## మోదీపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి



పాక్‌తో యుద్ధ విరమణపై ప్రధాని మోదీని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ నాయకుల తీవ్ర ఆగ్రహం

రఫేల్ గురించి మాట్లాడితే పిల్లలు నవ్వుతారని బీజేపీ వ్యాఖ్య

సైన్యాన్ని కించపరచడం కాంగ్రెస్‌కు పరిపాటిగా మారిందన్న కిషన్ రెడ్డి

2

## సీఏ కావాలనుకుని మంత్రి అయ్యాను: నాదెండ్ల మనోహర్



సీఏ విద్యార్థుల జాతీయ సదస్సులో మంత్రి నాదెండ్ల ప్రసంగం

రాజకీయ నాయకులకు సీఏలు, లాయర్ల అవసరం తప్పనిసరి అని వ్యాఖ్య

త్వరలో ఏపీకి అంతర్జాతీయ కంపెనీలు రాబోతున్నాయన్న మంత్రి

2

## తెలంగాణ బీజేపీలో మళ్ళీ ముసలం



రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై కవిత వ్యాఖ్యలు నిజమేనన్న రాజాసింగ్

కరీంనగర్ నుంచి తనపై యుద్ధం ప్రకటించారన్న గోషామహాల్ ఎమ్మెల్యే

తెలంగాణ బీజేపీలో బయటపడ్డ అంతర్గత పోరు

2

## మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా.. పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ



2

పాట్నా: పహల్గాం నిందితుల్ని మట్టిలో కలిపేస్తానని ఆరోజు మాట ఇచ్చా.. ఇచ్చిన మాట ప్రకారం ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాల్ని హతమార్చాం' అని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి బీహార్‌లో పర్యటించిన సమయంలో మీకు హామీ ఇచ్చా.

# మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం

- పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం
- సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేం
- సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుంది
- సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలి
- పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయి




దిల్లీ: సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సంపద సృష్టిలో మిగతా.. 2లో

## ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక: పొంగులేటి



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. “లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం”అని మంత్రి తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్




2

- సూర్యాపేటలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల పర్యటన
- ప్రభుత్వమే చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టీకరణ
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ

# ‘బ్రహ్మోస్’ దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు

- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ విలవిల్లాడింది
- ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం యుద్ధం ఆపమని వేడుకుంది
- పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం
- భారత క్షిపణులు తమ లక్ష్యాలను ఛేదించాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకారం
- ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభం



ఢిల్లీ: భారత బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ తర్వాత మూడు వారాలకు, నేడు కాన్పూర్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం మిగతా.. 2లో



## పూంచ్ బాధితులకు హోం మంత్రి పరామర్శ

బీఎస్ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!

పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాం

బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉంది

పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాల పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు

శ్రీనగర్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండించారు. ‘మతపరమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని, పాకిస్తాన్ దాడులకు తెగబడుతోంది. ఇది పిరికితనంతో కూడిన చర్య. పాక్ దాడులలో పలువురు భారత పౌరులు గాయపడ్డారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. వారికి సంఘీభావం ప్రకటిస్తోంది’ అని మిగతా.. 2లో



## బీఆర్ఎస్ తో పొత్తు మాకేం అవసరం..

- ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం చెల్లని రూపాయిగా మారారని ఎద్దేవా
- తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబ ఆస్తులు మాత్రమే పెరిగాయని విమర్శలు

హైదరాబాద్, : బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసే ప్రయత్నం జరిగిందని, ఇందుకోసం చర్చలు జరిపారని ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు తాజాగా స్పందించారు. బీఆర్ఎస్ కుటుంబ కలహాలలోకి కవిత బీజేపీని లాగుతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ లో ప్రస్తుతం కవిత చెల్లని రూపాయిగా మారారని విమర్శించారు. మిగతా.. 2లో

### టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, గ్రామస్థాయి నాయకులతో

## సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

మహానాడు అద్భుతంగా జరిగిందన్న ముఖ్యమంత్రి

సక్సెస్ చేసిన నేతలకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపిన చంద్రబాబు

మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని సీఎం కితాబు

జూన్‌లోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని వెల్లడి




చంద్రబాబు మాట్లాడుతూ...

అమరావతి,: కడపలో జరిగిన మహానాడు అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మిగతా.. 2లో

# భాజపాలో భారాస విలీనం వద్దనే గళం వినిపించాల్సి వస్తోంది

- బీఆర్ఎస్ నుంచి బహిష్కరణ, కొత్త పార్టీ అంశాలపై స్పందించిన కవిత
- మద్యం కేసులో నిర్దోషినని కోర్టు కూడా ఇదే చెప్పిందన్న కవిత
- బీజేపీతో కలవడమంటే మద్యం కేసులో నేరం ఒప్పుకున్నట్లేనని వ్యాఖ్య
- పార్టీ తనను బహిష్కరిస్తుందనుకోవడం లేదన్న కవిత



హైదరాబాద్: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాను పూర్తిగా నిర్దోషినని, న్యాయస్థానం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, పార్టీని బీజేపీలో విలీనం చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. నేడు మంచిర్యాలలో పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కవితకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మద్యం మిగతా.. 2లో

## పూంచ్ బాధితులకు హెూం మంత్రి పరామర్శ

మొదటి పేజి తరువాయి

అని హెూం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. శుక్రవారం హెూంమంత్రి పూంచ్ జిల్లాను సందర్శించి పాకిస్తాన్ దాడుల బారినపడిన బాధిత కుటుంబాలను కలుసుకున్నారు. బాధిత కుటుంబాల్లోని యువకులకు అమిత్ షా ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. దాడుల సమయంలో పూంచ్ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, జమ్ముకశ్మీర్ ప్రజల దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. మనం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. భారత ప్రజల సంకల్పం, ప్రధానమంత్రి మోదీ నిర్ణయాత్మక నాయకత్వం, ఖచ్చితమైన నిఘా సమాచారం, మన సాయుధ దళాల అసమానమైన దాడి కారణంగా పాక్‌పై బలమైన ప్రతీకారం తీర్చుకోగలిగమని షా అన్నారు. మన సైనికులు వందలాది మంది ఉగ్రవాదులను తరిమికొట్టారు. ఈ సమయంలో ఒక్క భారత ఆర్మీ పోస్టు కూడా దెబ్బతినలేదు. ఏ పాకిస్తానీ పౌరుడికి కూడా హాని జరగలేదు. మనం ఉగ్రవాద స్థావరాలను మాత్రమే ధ్వంసం చేశాం. అయితే పాకిస్తాన్ మన దేశంలోని పూంచ్‌కు తీవ్ర నష్టం కలిగించింది. భారత సైన్యం తొమ్మిది పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. దీంతో పాకిస్తాన్ దిగివచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. ఏప్రిల్ 6 తర్వాత అమిత్ షా జమ్ముకశ్మీర్‌లో జరిపిన మూడవ పర్యటన ఇది.

## మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా.. పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి బీహార్‌లో పర్యటించిన సమయంలో మీకు హామీ ఇచ్చా. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది. వాళ్ల వెనకున్నది ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని. మీకు మాట ఇచ్చినట్లుగా ఆపరేషన్ సిందూర్‌తో పహల్గాం ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపాం. ఆ నాడు మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని బీహార్ గడ్డపై అడుగుపెట్టా. ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి. పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి. పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి. ఉగ్రవాదంపై మా పోరు ఆగదు. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది. చాలా జిల్లాలు మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడ్డాయి. ఇది నయా భారత్. ఇదే భారత్‌కు కొత్త బలం అని పునరుద్ఘాటించారు.

ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేస్తాం.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీహార్‌లో ప్రధాని మోదీ

"మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా. ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారిని మట్టిలో కలిపేస్తాం. వాళ్లు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం. శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు.

## తెలంగాణ బీజేపీలో మళ్ళీ ముసలం

**హైదరాబాద్, :** తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సొంత పార్టీ నేతలపై, ముఖ్యంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను పరోక్షంగా లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు మద్దతు పలుకుతూ ఆయన చేసిన కామెంట్స్ పార్టీలో కొత్త చర్చకు దారితీశాయి. హైదరాబాద్‌లో ఈరోజు రాజాసింగ్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తాను అభిప్రాయం వెల్లడించినప్పటి నుంచి కరీంనగర్ కేంద్రంగా తనపై కొందరు యుద్ధం ప్రారంభించారని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గతంలో రాజాసింగ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మధ్య తలెత్తిన విభేదాలను బండి సంజయ్ చొరవ తీసుకుని పరిష్కరించిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు బండి సంజయ్‌నే లక్ష్యంగా చేసుకుని రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమలం పార్టీలో మరోసారి అంతర్గత పోరును స్పష్టం చేస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే ప్రతిపాదన తాను జైల్లో ఉన్నప్పుడే వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీలో ఉన్నంతకాలం అది సాధ్యం కాదనే ఉద్దేశంతోనే తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని, కేసీఆరే తన నాయకుడని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయనని కవిత స్పష్టం చేశారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలను రాజాసింగ్ సమర్థించడం గమనార్హం. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమవుతుందని కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరికితే మనవాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ నేతలు ప్రత్యర్థులతో కుమ్మక్కయ్యారని, దానివల్ల పార్టీ తీవ్రంగా నష్టపోయిందని ఆయన గతంలోనూ సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే.

## ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, :** ప్రభుత్వ ఉద్యోగులు పనితీరులో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని, పాలనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సూర్యాపేటలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధిక మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు చేస్తోందని, చివరి గింజ వరకూ కొంటామని రైతులకు భరోసా ఇచ్చారు. రేషన్లో బియ్యంతో పాటు నిత్యావసరాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను డెన్మార్క్ అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో ప్రారంభిస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే ఉదయ సముద్రం పనులను ఆపేసిందని ఆరోపించారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే కూలిపోయిందని, ఈ ఏడాది కాళేశ్వరం నీళ్లు అవసరం లేకుండానే ఎక్కువ వరి పండిందని పేర్కొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని, ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఉమ్మడి జిల్లాకు కృష్ణా, గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తామని, లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణలో 20 లక్షల ఎకరాలు ఆయిల్ పాం సాగుకు అనుకూలంగా ఉందని, అందుకు తగ్గట్టుగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని తుమ్మల వివరించారు.

## మోదీపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్, :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. పాకిస్థాన్‌తో యుద్ధ విరమణ, రఫేల్ యుద్ధ విమానాల అంశాలపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను తెలంగాణ బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైఖరిని తప్పుబడుతూ తీవ్రంగా స్పందించారు. నిన్న జరిగిన 'జైహింద్ సభ'లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ, పాకిస్థాన్‌తో యుద్ధ విరమణ విషయంలో ప్రధాని మోదీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. "దేశ ప్రజలు, వీర జవాన్లు పాకిస్థాన్‌ను అంతం చేయాలన్న పట్టుదలతో ఉండగా, వారి ఆవేశంపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది" అని ఆయన అన్నారు. అంతేకాకుండా, "140 కోట్ల మంది భారతీయుల ఆత్మగౌరవాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోదీ తాకట్టు పెట్టారు" అని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తీవ్రంగా స్పందించింది. "విమానం అంటే దిల్‌సుఖ్‌నగర్ రోడ్ పక్కన దొరికే బొమ్మ అనుకునే సీఎం రవ్వంత రెడ్డి గారు, మీరు రఫేల్ గురించి మాట్లాడితే ఒకటో తరగతి పిల్లవాడు కూడా నవ్వుతాడు" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. కిషన్ రెడ్డి కూడా రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి ఆ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి వరకు మన సైన్యాన్ని నిత్యం కించపరుస్తూనే ఉన్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేయడం ఇదే మొదటిసారి కాదని, గతంలో సర్జికల్ స్ట్రైక్స్‌ను కూడా ప్రశ్నించారని కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. "కాంగ్రెస్ పార్టీకి మన శత్రువుల భాష మాట్లాడటం పరిపాటే" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## సీఏ కావాలనుకుని మంత్రి అయ్యాను

**అమరావతి, :** తాను కూడా చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) కావాలని ఆశించి, ఆర్టికల్స్ కూడా పూర్తి చేశానని, కానీ చివరికి రాజకీయ నాయకుడినయ్యానని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడలో జరిగిన ఐసీఏఐ జాతీయ విద్యార్థుల సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొన్ని లెక్కలకు సంబంధించి ఆరేళ్ల తర్వాత ఆడిటింగ్ నిర్వహించడం ఆశ్చర్యం కలిగిస్తోందని, ప్రభుత్వ లెక్కల విషయంలో ఇంత జాప్యం మంచిది కాదని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడికైనా చార్టర్డ్ అకౌంటెంట్ లేదా న్యాయవాది సహాయం కచ్చితంగా అవసరమని ఆయన పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ఆధారితం నుంచి సాంకేతికత ఆధారితంగా రూపాంతరం చెందుతోందని మంత్రి తెలిపారు. కొనుగోలు శక్తిలో మన దేశం జపాన్‌ను అధిగమించిందని చెప్పారు. రాష్ట్రానికి త్వరలో అనేక అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ చైన్లు రానున్నాయని, వాటికి సీఏల సేవలు ఎంతగానో అవసరమని అన్నారు. "ఈ ఏడాది చివరి నాటికి భారతదేశం నాలుగు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది" అని ఆయన అంచనా వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మనోహర్ వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడిస్తున్నామని, వాట్సాప్ ద్వారా పంట కొనుగోళ్లకు అవకాశం కల్పిస్తే 74 వేల మంది రైతులు నమోదు చేసుకోగా, 18 వేల మంది తమ పంటను విజయవంతంగా అమ్ముకున్నారని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు అందుబాటులోకి తెస్తామని, రైతులు విక్రయించిన ధాన్యం బస్తాలకు క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రజలను కూడా పీ4 (ప్రజా భాగస్వామ్యం)లో భాగస్వాములను చేయడానికి కారణం, వారు కూడా దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని చెప్పడానికేనని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## ఇది దైవ నిర్ణయంగా భావిస్తున్నాను

**అమరావతి, :** ప్రముఖ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు'కు ఎంపిక చేసింది. ఈ విషయాన్ని బాలకృష్ణ స్వయంగా ప్రకటిస్తూ, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పలు శుభ సందర్భాలు ఒకేసారి కలిసివచ్చిన ఈ తరుణంలో ఈ అవార్డు దక్కడం దైవ నిర్ణయంగా, తన తండ్రి నందమూరి తారక రామారావు గారి ఆశీర్వాదంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, "ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తిచేసుకున్న అద్భుతమైన ఘడియలు ఒకవైపు, ఎన్టీఆర్ నట ప్రస్థాన 75 సంవత్సరాల అమృతోత్సవాలు జరుగుతున్న శుభ ఘడియలు మరోవైపు, నటుడిగా నేను 50 ఏళ్ల స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భం ఇంకొక వైపు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్‌తో సత్కరించిన ఇలాంటి తరుణంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు'ని నాకు ప్రకటించడం నా అదృష్టంగా, దైవ నిర్ణయంగా, నాన్నగారి ఆశీర్వాదంగా భావిస్తున్నాను" అని అన్నారు. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన పురస్కారానికి తనను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపకుంటున్నానని బాలకృష్ణ వెల్లడించారు. "ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు ప్రజల దీవెనలు, నాన్నగారి చల్లని కృప, భగవంతుని ఆశీర్వాదాలు నాకు ఎల్లవేళలా ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను" అని బాలకృష్ణ తన ప్రకటనలో పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ ఇటీవలే భారత ప్రభుత్వం నుంచి పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నుంచి తన తండ్రి పేరు మీదుగా ఏర్పాటు చేసిన 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు'కు ఎంపిక కావడం ఆయన సినీ ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ వార్తతో నందమూరి అభిమానులు, తెలుగు సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, గ్రామస్థాయి నాయకులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... మహానాడు అద్భుతంగా జరిగిందని, విజయవంతం కావడంలో సహ కరించిన నేతలకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని చంద్రబాబు ప్రశంసించారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామంటూ హర్షం వ్యక్తం చేశారు. ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందన్నారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో...రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ఇక, ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని తెలిపారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదేనని చంద్రబాబు చెప్పారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో పాల్గొనాలన్నారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మంద కృష్ణ

**న్యూఢిల్లీ, :** పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. వీరి భేటీ దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఇటీవల భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక న్యాయం కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషిని ప్రస్తావించారు. అనంతరం, ఇరువురు నేతలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ప్రస్థానం గురించి చర్చించుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ ఉద్యమంలోని కీలక ఘట్టాలను, ఎదురైన సవాళ్లను, గత అనుభవాలను వారు గుర్తు చేసుకున్నారు. వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటాలు, ఆనాటి పరిస్థితులపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు.

## బీఆర్ఎస్ తో పొత్తు మాకేం అవసరం..

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ లో ప్రస్తుతం కవిత చెల్లని రూపాయిగా మారారని విమర్శించారు. ఆ పార్టీలో, కేసీఆర్ కుటుంబంలో జరుగుతున్న అంతర్గత గొడవలలోకి కవిత బీజేపీని లాగుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ అధిష్టానం కానీ, రాష్ట్ర నాయకత్వం కానీ ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదని రఘునందన్ రావు తేల్చిచెప్పారు. ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై స్పందిస్తూ.. బీఆర్ఎస్ లో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో తన వ్యక్తిత్వ హననం జరుగుతోందని కవిత ఆరోపించిందని గుర్తుచేశారు. ఈ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఈ ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరారు. కవిత వ్యక్తిత్వహననానికి పాల్పడుతుంది ఎవరనేది తేల్చాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెయిడ్ బ్యాచ్ ను మెయింటెయిన్ చేస్తున్నారని రఘునందన్ రావు ఆరోపించారు. దాదాపు 20 యూట్యూబ్ ఛానల్స్ కు కేటీఆర్ జీతాలు ఇస్తున్నారని, తన పత్రికలోనూ తప్పుడు కథనాలను ప్రచురించేలా చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో బీజేపీ మినహా దాదాపు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుందని రఘునందన్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ తో అంటకాగుతూ 2014 లో ఆ పార్టీని విలీనం చేసేందుకు కేసీఆర్ ప్రయత్నించారని గుర్తుచేశారు. కుటుంబం మొత్తం ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీ కాళ్లపై పడ్డారని చెప్పారు. బీఆర్ఎస్ వల్ల తెలంగాణ ప్రజలకు రూపాయి ప్రయోజనం కూడా లేకుండా పోయిందని చెప్పారు. అమరవీరుల కుటుంబాలకు సైతం రూపాయి కూడా దక్కలేదని రఘునందన్ రావు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం కేసీఆర్ కుటుంబ ఆస్తులు మాత్రమే పెరిగాయని ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ గా మారిన టీఆర్ఎస్ కు తెలంగాణ ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇలాంటి కుటుంబ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం తమ పార్టీకి లేదని కుండబద్దలు కొట్టారు. తెలంగాణలో బీజేపీ సొంతంగానే ఎదుగుతోందని రఘునందన్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ బీజేపీ ప్రజలకు చేరువ అవుతోందని తెలిపారు.

## 'బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు

మొదటి పేజి తరువాయి

పాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, "మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. "మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది" అని వెల్లడించారు. కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ 'సైనిక శక్తి'ని ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని ఉద్ఘాటించారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. "బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులను మిగిల్చింది" అని ఆయన పేర్కొన్నారు. భారత క్షిపణులు – మే 9, 10 తేదీల రాత్రులలో ప్రయోగించినవి – తమ దేశంలోని అనేక లక్ష్యాలను ఛేదించాయని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ధృవీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ బ్రహ్మోస్ గురించి ప్రస్తావించడం గమనార్హం. బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణుల దాడి పాక్ సైన్యాన్ని అప్రమత్తం చేసిందని అజర్‌బైజాన్‌లో షరీఫ్ వ్యాఖ్యానించారు. బ్రహ్మోస్ దాడికి కొద్దిసేపటి ముందే పాకిస్థాన్ కూడా దాడికి సిద్ధమైందని ఆయన తెలిపారు. మే 10వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని కీలకమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరం, ఇతర లక్ష్యాలను తాకినట్లు షరీఫ్ అంగీకరించారు.

## ఎన్‌టీఆర్ భరోసా పథకం.. 71,380 స్పౌజ్ పింఛన్ల మంజూరు

అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల కింద వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్పౌజ్ కేటగిరీ కింద కొత్త పింఛన్లను మంజూరు చేసింది. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పథకంలో భాగంగా స్పౌజ్ కేటగిరీ కింద 71, 380 మందికి కొత్తగా పింఛన్లు అందించనున్నారు. సామాజిక భద్రత పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే... అతని భార్యకు ఆ తదుపరి నెల నుంచే పింఛను అందించేలా స్పౌజ్ కేటగిరీని ప్రభుత్వం ఇప్పటికే ప్రవేశపెట్టింది. గతేడాది నవంబర్ 1 నుంచి దీన్ని అమల్లోకి తెచ్చింది. 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్య కాలానికి సంబంధించి స్పౌజ్ కేటగిరీలో పింఛన్లు పొందేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అందులో 71, 380 మందిని అర్హులుగా తేల్చింది. ఇప్పుడు కొత్త పింఛను మంజూరైన 71, 380 మందికి నెలకు రూ. 4 వేల చొప్పున పింఛన్లు ఇవ్వనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 12వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా వీటిని పంపిణీ చేయాలని నిర్ణయించింది. అర్హురాలైన మహిళ తన భర్త మరణ ధ్రువీకరణ పత్రం, తన ఆధార్ కార్డు వంటి పత్రాలతో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని సంప్రదించాలి. నెలాఖరులోపు ఈ వివరాలతో సంప్రదిస్తే వారికి మరుసటి నెలలో పింఛన్ సొమ్ము అందిస్తారు.

## భాజపాలో భారాస విలీనం వద్దనే గళం వినిపించాల్సి వస్తోంది

మొదటి పేజి తరువాయి

పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని కవిత పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనే ఆలోచనను ఆమె తీవ్రంగా ఖండించారు. ఒకవేళ బీజేపీతో బీఆర్ఎస్ కలిస్తే, అది మద్యం కేసులో నేరాన్ని అంగీకరించినట్లే అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. పార్టీ తనను బహిష్కరిస్తుందని తాను అనుకోవడం లేదని కూడా ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కవిత వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా బీసీల సమస్యలు, వారి అభ్యున్నతికి సంబంధించిన అంశాలపై చర్చిస్తామని ఆమె తెలిపారు.

## మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం

మొదటి పేజి తరువాయి

సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు.

మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం

"ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7–8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చాను" అని చంద్రబాబు వివరించారు.

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు.. పాక్ మరోసారి వస్తే కోలుకునే అవకాశమివ్వం: రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

ఢిల్లీ: భారత నౌకాదళానికి చెందిన ప్రతిష్ఠాత్మక విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నౌకాదళ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత నౌకాదళం ప్రదర్శించిన అద్భుతమైన సముద్ర సంసిద్ధతను కొనియాడారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ, "శక్తిమంతమైన దాడులతో భారత్ దూసుకురావడంతో, సైనిక చర్యలను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచ దేశాలను అభ్యర్థించింది. మనం మన నిబంధనలకు అనుగుణంగానే ఆపరేషన్‌ను నిలిపివేశాం. ఆ సమయంలో నౌకాదళం పాత్ర ప్రశంసనీయం. పాకిస్థాన్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను మన వాయుసేన ధ్వంసం చేయగా, అదే సమయంలో సముద్రంలో మన నౌకాదళం చూపిన సంసిద్ధత పాకిస్థాన్ నౌకాదళాన్ని కనీసం ఒక్క అడుగు కూడా కదలనివ్వకుండా చేసింది" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "మీరు (నౌకాదళం) ముందుగానే మోహరించడంతో పాకిస్థాన్ ధైర్యం దెబ్బతింది. మీరు పాక్‌పై ప్రత్యక్షంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా రాలేదు. మీ సన్నద్ధతే ఆ దేశానికి బలమైన సందేశాన్ని పంపింది. భారత నౌకాదళ శక్తిని, సైనిక సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయంతో వణికిపోయింది" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కేవలం విరామం మాత్రమే ఇచ్చామని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "పాకిస్థాన్ మరోసారి తప్పు చేస్తే, ఈసారి కోలుకునే అవకాశం కూడా ఇవ్వకుండా అత్యంత తీవ్రంగా ప్రతిస్పందిస్తాం" అని ఆయన హెచ్చరించారు.

## 7 వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం

ఢిల్లీ: ఉద్యోగాల కోత (లేఆఫ్స్) అనే మాట కేవలం ఐటీ, ఇతర కార్పొరేట్ సంస్థలకే పరిమితం కాలేదు. ప్రపంచ శాంతి, మానవతా సేవలకు ప్రతీకగా నిలిచే ఐక్యరాజ్యసమితి (యూఎన్) కూడా ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తున్నట్లు తెలుస్తోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా వేలాది మంది ఉద్యోగులను తొలగించేందుకు యూఎన్ సిద్ధమవుతోందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా, ముఖ్యంగా ఐటీ రంగంలో ఆర్థిక మాంద్యం, ఆదాయం తగ్గడం, కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం వంటి కారణాలతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే తరహా ఆర్థిక సవాళ్లు ఐక్యరాజ్యసమితిని చుట్టుముట్టాయి. యునైటెడ్ నేషన్స్ సెక్రటేరియట్ తమ బడ్జెట్‌లో భారీ కోత విధించుకోవడానికి సిద్ధమైనట్లు సమాచారం. సుమారు 3.7 బిలియన్ డాలర్ల వార్షిక బడ్జెట్‌లో ఏకంగా 20 శాతం తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ బడ్జెట్ కోతలో భాగంగా, దాదాపు 6,900 మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ తొలగింపుల ప్రక్రియను జూన్ 13వ తేదీ నాటికి పూర్తి చేయాలని యూఎన్ భావిస్తున్నట్లు సమాచారం. ఐక్యరాజ్యసమితి ఎదుర్కొంటున్న ఈ ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణంగా అమెరికా నుంచి అందే నిధులలో కోత విధించడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎన్ మొత్తం బడ్జెట్‌లో దాదాపు పావు వంతు నిధులను అమెరికానే సమకూరుస్తుంది. అయితే, గత కొంతకాలంగా అమెరికా నుంచి యూఎన్‌కు అందాల్సిన నిధులలో జాప్యం జరుగుతోందని, కొన్ని సందర్భాల్లో కోతలు కూడా విధిస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా ట్రంప్ హయాంలో అమెరికా విదేశీ సహాయంలో విధించిన కోతలు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నడిచే అనేక మానవతా సంస్థల కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా అమెరికా నుంచి ఐక్యరాజ్యసమితికి దాదాపు 1.5 బిలియన్ డాలర్లు అందాల్సి ఉంది. ఈ చెల్లింపుల విషయంలో నెలకొన్న జాప్యం, అనిశ్చితి యూఎన్ ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చింది. ఐక్యరాజ్యసమితి కంట్రోలర్ చంద్రమౌళి రామనాథన్, అమెరికా చెల్లింపుల వైఫల్యాల గురించి నేరుగా ప్రస్తావించనప్పటికీ, ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. 21వ శతాబ్దంలో ప్రజలకు మెరుగైన భవిష్యత్తును అందించడానికి ఐక్యరాజ్యసమితికి అన్ని దేశాల నుంచి నిరంతర సహకారం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ఆయన వ్యాఖ్యలు పరోక్షంగా నిధుల కొరత వల్ల యూఎన్ కార్యకలాపాలకు ఎదురవుతున్న ఆటంకాలను సూచిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

## వెన్నుపోటు దినంగా జూన్ 4.. పోస్టర్ ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నేతలు

తాడేపల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్‌సీపీ తలపెట్టిన వెన్నపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే.. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోంది. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదు. దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు. అధికారంలో వచ్చిన తొలి రోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే తొంబై తొమ్మిదిశాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌ది. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైఎస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు పీ–4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారు. పేదరికాన్ని నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి మోసం బహుశా ఎక్కడా మనకు కనిపించదు. 1995లో సొంత మామనే వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తరువాత 1999, 2014, 2024లోనూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి, హామీలను అమలు చేయడం కుదరదంటూ అడ్డంగా మాట్లాడుతున్నాడు. చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ వెన్నుపోటుదినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# పురుషోత్తపట్నంలో దేవాలయాల పునర్ నిర్మాణాల నిమిత్తం భోగాల శ్రీనివాస్ రెడ్డి 2,16,116 రూపాయల ఆర్థిక సహాయం



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరిసీతారామరాజు జిల్లా, ఎటపాకమండలం పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జీవ శిలా ధ్వజస్తంభ మరియు, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమాల నిమిత్తం భోగాల శ్రీనివాస్ రెడ్డి 2,16,116 రూపాయలను ఆర్థిక సహాయంగా , పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారికి ఇవ్వడం జరిగింది. సొంత ఊరి మీద ఉన్న మమకారంతో ఊరికి ఏదో ఒకటి చేయాలని అనుకుంటున్న సమయంలో, దేవాలయాల పునర్నిర్మాణాల నిమిత్తం ఈ ఆర్థిక సహాయం చేయడం తనకు చాలా సంతోషాన్నిచ్చింది అని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, కుందురు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, మోర్తాల రామిరెడ్డి, రాయపాటి రాధాకృష్ణ, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పుట్టి శ్రీనివాసరావు, సా రెడ్డి, ఏడుకొండలు రెడ్డి, విజ్జగిరి రాంబాబు, సా రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : మండలంలోని గుమ్లాపూర్ నుండి చిట్యాలపల్లి వరకు 4.44 కోట్ల రూపాయల నిధులతో నిర్మించే తారు రోడ్డు పనులకు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా చేపడుతున్నామని రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల జిల్లా కేంద్రానికి దూరం తగ్గడంతో పాటు విద్యార్థులకు, రోజువారి కూలీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరి మహేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, నిజానపురం చందు, మునిగల రాజేందర్, గుర్రం రమేష్, ఆకుల సురేష్, కనుమల రాజశేఖర్,మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు అధికారులు, గుమ్లాపూర్ చిట్యాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులకు ఎప్పుడు అండగా ఉంటాం...



లింగపాలెం, ( జనం రిపోర్టర్ ) : ఏలూరు జిల్లా టీడీపీ కార్యకర్త సతీష్ కి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామానికి చెందిన,వేల్పుల.సతీష్ అనారోగ్యంతో విజయవాడ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను ద్వారా తెలుసుకున్న. శాసనసభ్యులు రోషన్ కుమార్ ఐసీయూ వైద్యులతో మాట్లాడి వేల్పుల సతీష్ కి మంచి వైద్యం అందించాలని సూచించారు.అనంతరం సతీష్ కు అండగా నిలిచిన కొణిజర్ల గ్రామస్థుల 12400/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈకార్యక్రమంలో విజయవాడ వెళ్లిన పల్లి శ్రీను,గాలంకి కుటుంభరావు,సోదిమళ్ళ విజయ భాస్కరరావు,పచ్చిగోళ్ల పండు, యాదాల చిట్టిబాబు,పచ్చిగోళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తాను
## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం
### రూ. 43 కోట్లతో నారాయణపూర్
### రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేస్తాము ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర, ( జనం రిపోర్టర్ ) : గంగాధర మండలంలోని 33 గ్రామాలకు చెందిన 721 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతితో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంజూరి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది.ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఒక్క గంగాధర మండలంలోనే 721 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు.721 మందికే కాదు, చొప్పదండి నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయడానికి కృషి చేస్తాము.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందజేశారు.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాము.సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎవరైనా మామూలు అడిగితే మా దృష్టికి తీసుకురండి, లేదా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయండి. సంక్షేమ పథకాలు అందించడంలో అవినీతికి తావు లేదు.మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.జ్యోతి పథకంతో 200 మీట్ల వరకు ఉచిత విద్యుత్తు అందజేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం 44 కిలోల వరకు తూకం వేసి రైతులను నిండా ముంచింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.గంగాధర మండలంలో 2018 లో బిఆర్ఎస్ ప్రభుత్వం 2483 మంది రైతులకు రూ.17 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5744 మంది రైతులకు రూ. 48 కోట్ల రుణమాఫీ చేసింది. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు రుణమాఫీ కాలేదని ప్రజలను మభ్యపెడుతున్నారు.20 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి రూ.43 కోట్లతో పూర్తి చేయబోతున్నాము.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రారంభించి వదిలేసిన ఓటీల నిర్మాణాల పనులను పూర్తి చేయిస్తున్నాం.నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి కోనసీమగా మార్చుతాము.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది.కుల మతాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది.అతి త్వరలోనే గంగాధర మండలంలో డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తామని అన్నారు.

## లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
## నియామకపత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ మే ( జనం రిపోర్టర్ ) : చేవెళ్ల నియోజకవర్గం లోని ఐదు మండలాలకు కలిపి 3500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఇల్లు లేని వారికి ఖాళీ స్థలం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం లింగంపల్లి గ్రామంలో ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ నవాబుపేట మండల పరిధిలోని ప్రతి ఒక్కరికి ఇల్లు లేని వారికి ఇల్లు తప్పకుండా మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.నవాబ్ పేట్ మండలం



లింగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఅనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, పిఏసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మండల ఎంపీడీవో అనురాధ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్,లింగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ పరమేష్, మండల సీనియర్ నాయకుడు కందాడ నాగిరెడ్డి, నవాబుపేట్ మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కందాడ నరసింహారెడ్డి, మహమ్మద్ ఖదీర్, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, వడ్ల రాములు, చాకలి లింగం, చిట్టి గిద్ద జంగయ్య, రామకృష్ణ మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రీవెరిఫికేషన్ రీకౌంటింగ్ కు
## మరో అవకాశం కల్పించండి. పిఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్



రాజవొమ్మంగి, మే 30 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పిఎంసి చైర్మన్ మీడియా సమావేశం శుక్రవారం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదలైన టెన్త్ ఇంటర్ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాల్లో కొంత మంది విద్యార్థులకు ఎక్కువ మార్కులు రావడం జరిగిందని ఫెయిలైన విద్యార్థులు పాస్ అవ్వటం జరిగిందని దీని దృష్ట్యా విద్యార్థులు ప్రయోజనార్ధం టెన్త్ ఇంటర్ విద్యార్థులకు రీకౌంటింగ్ రీ వెరిఫికేషన్ కొరకు మరో అవకాశం ప్రభుత్వ కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు పాపాని బద్రి,ఆలీ,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు

## యోగా వలన మానసిక ప్రశాంతత. కార్యదర్శి సంధ్యారాణి



రాజవొమ్మంగి, మే 30 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాసనాల తరగతులు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా కిశోర బాలికలకు,విద్యార్థులకు స్థానిక పంచాయతీ ఆఫీస్ ఆవరణలో శుక్రవారం యోగా కార్యక్రమం నిర్వహించారు యోగా వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు పలు యోగాసనాలు వారికి నేర్పించారు ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు వర్షాలు కురిసే అవకాశం ఉంది
## వాతావరణ విభగ శాస్త్రవేత్త నారాయణస్వామి

బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : భారత వాతావరణ శాఖ, సైక్లోన్ వార్నింగ్ సెంటర్, విశాకపట్నం జారీచేసిన వాతావరణ సమాచారం మేరకు జిల్లాలో మే 31 చిరుజల్లుల (1.1 మి.మీ) వర్షాలు ఒకటి లేదా పలు చోట్ల పడే అవకాశం ఉందని వాతావరణ విభాగ శాస్త్రవేత్త నారాయణస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిష్ట ఉష్ణోగ్రత 34.0-36.3 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత 25.0-25.4 డిగ్రీల సెల్సియస్ నమోదు అవుతుందన్నారు. నైరుతి దిశగా గాలులు గంటకు 12-15 కి.మీ వేగంతో వీచే అవకాశము ఉందన్నారు. గాలిలో తేమ ఉదయం పూట 63-78 శాతం మధ్యాహ్నం పూట 35-60 శాతం నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలురైతులు దున్నటానికి ముందుగ బాగా చివికిన పశువుల ఎరువును ఒక ఎకరాకు 4 నుండి 5 టన్నులు చొప్పున పొలాల్లో చల్లుకోవాలి. గొర్రెలు మేకలు ఉన్న రైతులు తమ పొలాల్లో మంద కట్టించుకోవడం వలన భూసారం పెరుగుతుందన్నారు. రైతులు 2 కిలోల ట్రైకోడెర్మావిరిడిన జీవ శిలింద్రాన్ని 200 కిలోల పశువుల ఎరువు, 20 కిలోల వేప పిండితో కలిపి 15 రోజులు నీడలో మగ్గనిచ్చి తర్వాత పొలంలో చల్లుకోవాలన్నారు. అలాగే కిలో విత్తనానికి 10 గ్రాములు లేదా 10 మి.లీ విత్తనానికి పట్టించి విత్తుకోవాలి. ట్రైకోడెర్మావిరిడి లాగా సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ జీవ బాక్టీరియా నాశిని కూడా ఉపయోగించవచ్చు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను ఉపయోగించుకొని వరి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట (జనుము, జీలుగ, పెసర, పిల్లిపెసర, అలసంద మొ.) పంటలను సాగుచేసుకోవాలి.వేరుశనగ పంటలో అధిక దిగుబడినిచ్చే రకాలైన కదిరి లేపాక్షి, కదిరి హరితాంధ్ర, టి.సి.జి.యస్. 1694, %ఖ%-6, ధరణి మొ%××%. సాగు చేసుకోవాలి, సిఫార్సు చేసిన మేరకు విత్తన%శీ% మరియు ఎరువులను బద్రపరుచుకోవాలి.5. ముంగారీ ప్రత్తి విత్తుకొనే రైతులు జూన్ మొదటి వారం వరకు విత్తుకోవచ్చు. ఒకే ప్రాంతంలోని రైతాంగ%శీ% అంతా దఫాలుగా కాకుండా ఒకేసారి వీలయి%శీ%త స్వల్ప వ్యవధిలో విత్తుకోవాలి. విత్తన శుద్ధి చేసుకోవాలి. సిఫారసు మేరకు దుక్కిలో ఎరువులు వేసుకోవాలి. విత్తుకున్న 40 రోజులకు తప్పనిసరిగా ఎకరానికి 4-6 లింగాకర్షణ బుట్టలను అమర్చుకోవాలి.6.ప్రస్తుతం దానిమ్మ చెట్లకు పూర్తిగా విశ్రాంతి నివ్వాలి. బాక్టీరియా తెగులును అదుపులో ఉంచడానికి ఒక శాతం బోర్డోమిశ్రమాన్ని 20 రోజుల వ్యవధిలో 2-4 సార్లు పిచికారి చేయాలి.ప్రస్తుతం అందుబాటులో ఉన్న తేమను వినియోగించుకొని మార్చ్ ఏప్రిల్ నెలలో నాటిన అరటి మొక్కలకు సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులను దీర్ఘ కాలిక రకాలకు పిలక నాటిన 45, 90, 135 180 రోజులకు అలాగే స్వల్ప కాలిక రకాలకు పిలక నాటిన 40, 80, 120 160 రోజులకు వేసుకోవాలన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు ఆవు, గేదేలలో గాలికు%శీ%టూ, ఎంటారోటాక్సీమియా పారుదు రోగం వ్యాప్తికి అనుకూలం. రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు.వ్యవసాయ పరిశోధన స్థానం, అనంతపురంలో అందుబాటులో విత్తనాల వివరాలు వేరుశనగ (టి.సి.జి.యస్-1694), ఆముదం (ఐ.సి.హెచ్ , కంది-పి.ఆర్.జి 176 (ఉజ్వల). ఉన్నాయన్నారు.

## సమీక్షా సమావేశంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల అధికారులతో వ్యవసాయ కార్యాచరణ,వడ్ల కొనుగోలు, అంటు వ్యాధులు, భూ భారతి రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల అమలు పై శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలోజిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు, ఆరోగ్య శాఖ మాత్యులు సి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు తో పాటు సమీక్షా సమావేశం లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌ" శ్రీ డా"వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి విజేంద్ర బోయి గారు,నారాయణ పేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ గారు,జడ్చర్ల శాసన సభ్యులు గౌ"శ్రీ జానం పల్లి అనిరుద్ రెడ్డి గారు, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి,దేవరకద్ర శాసన సభ్యులు జి .మధుసూదన్ రెడ్డి, నారాయణపేట శాసన సభ్యురాలు శ్రీమతి చిట్టెం పర్ణిక రెడ్డి, పరిగి శాసన సభ్యులు రామోహన్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు ముమ్మరంగా పిచికారి




రాజవొమ్మంగి, మే 30 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని దోమ కాటు వలన వచ్చే మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,ఫైలేరియా బోదకాలు,మెదడు వాపు వ్యాధులు తదితర వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త నిర్మూలనలో భాగంగా (ఐఆర్ఎస్ స్ప్రే)దోమల నివారణ కొరకు ఎసిఎం5% (ఆల్ఫా సైపర్ మెత్రిన్)పిచికారి పనులు మండల పరిధిలో 25 గ్రామాలకు 24 గ్రామాలకు పిచికారి పనులు పూర్తి చేసినట్లు శుక్రవారం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ తెలిపారు 25 వ గ్రామమైన రాజవొమ్మంగి సోమవారంతో మొదటి విడత పిచికారి పూర్తి అవుతుందని తెలియజేశారు అలాగే మంగళవారం నుండి మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో దోమల నివారణ మందు(ఎసిఎం )పిచికారిపై ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మొదలు పెడతామని చీడిపల్లి ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు,రాజవొమ్మంగి పంచాయతీ సెక్రటరీ సంధ్యారాణి,హెచ్ వి లక్ష్మమ్మ,హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య,ఎఎన్ఎం భవానీ పిచికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు అమరచింత మండలంలో విద్యుత్ అంతరాయం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అమరచింత మునిసిపాలిటీ, పరిసర గ్రామాలలో నేడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ సుమన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 132/33 కెవి విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పవర్ కట్ ఉంటుందని పట్టణ ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

## గుండాల సచివాలయం ముందు “2వ రోజు రిలే దీక్ష”



ఎటపాక, (జనం రిపోర్టర్) : గుండాల గ్రామపంచాయతీలో రోడ్ల కొరకు, “2వ రోజు రిలే నిరాహార దీక్ష” ఈరోజు ప్రారంభమైంది. ఈ “రిలే నిరాహారదీక్ష”ను గుండాల సర్పంచి గుండి సీతా లక్ష్మి, ఉప సర్పంచ్ తోట శశి



కుమార్ మరియు సిపిఎం నాయకులు ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ “రిలే నిరాహార దీక్ష” అనంతరం సమస్య పరిష్కారం కాకపోతే మా పోరాటాలు తీవ్రతరం చేస్తామని, ప్రజలంతా ఈ పోరాటాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. నిధులు ఉన్నాయని, రోడ్లు వేస్తామని చెబుతూ, కాలయాపన చేస్తూ వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి., పార్టీ మండల కమిటీ సభ్యులు ఐ.పద్మ, జి.హరి, ఇరపా సత్యం, శాఖ కార్యదర్శి తోట శ్రీను, డివైఎఫ్ఐ నాయకులు ఎన్.సుధాకర్, సీసం అర్జున్, బందారు స్టాలిన్, తోట వెంకటరమణ, తోట రమణ, రఘు, ప్రసాద్, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఎఫ్ సీ ఆర్ ఏ ను వెంటనే రెన్యువల్ చేయాలి-
## ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్



మడకశిర (జనం రిపోర్టర్) :ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని కోరుతూ జూన్ నాలుగు న కళ్యాణదుర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టే పాదయాత్ర కు మద్దతు తెలుపుతున్నట్లు ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ తెలిపారు ఈ సందర్భంగా వసీమ్ బేగ్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ ఎటువంటి లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ అందిస్తున్న ఒక గొప్ప సంస్థ అని అటువంటి స్వచ్ఛంధ సంస్థకు ఎఫ్సీఆర్ఏ ను రెన్యువల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తున్నామన్నారు ఈ సంస్థ కార్యకలాపాలు ఆగిపోతే ఎంతో మంది పేద రైతులు విద్యార్థులు రోగులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు వెంటనే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని వెంటనే యుద్ధప్రాతిపదికన ఆర్డీటీ యొక్క ఎఫ్సీఆర్ఏ ను రెన్యువల్ చేయాలని కోరారు అదేవిధంగా తలారి రంగయ్య చేపడుతున్న పాదయాత్ర లో ఒక్క రోజు ముస్లిం ఐక్యవేధిక తరపున ముస్లిం ఐక్యవేధిక శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గౌస్ ఖాన్ మరియు నియోజక వర్గం అధ్యక్షులు వసీమ్ బేగ్ పాల్గొంటామని తెలిపారు

## తెనాలి ఘటనపై విధులు బహిష్కరించిన న్యాయవాదులు.



పొన్నూరు మే 30. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో పట్టణంలో ఒక న్యాయవాది తో పాటు దళిత, ముస్లిం యువకులపై పోలీసులు దాష్టికంగా హింసించినందుకు నిరసనగా శుక్రవారం పొన్నూరు పట్టణంలోని బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన చేపట్టి విధులకు బహిష్కరించారు. పోలీసులు అప్రజా స్వామికంగా వ్యవహరించటంపై వారు ఖండించారు. యువకులను చట్ట పరిధిలో శిక్షించాలి కానీ ఇలా పోరత్వంగా హింసించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): వికారాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు



దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.పట్టణ కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు, నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ, గ్రామ పంచాయతీ అధికారులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అదనపు ఎస్పీ టి.వి.హనుమంత్ రావు, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులైన అందరికీ కన్నీటితో వేడుకుని చెప్పుకొని విన్నపం ఏమనగా విశాఖపట్నం అతి పెద్ద పట్టణమైన





విశాఖపట్నంలో ( జనం రిపోర్టర్ ): మధురవాడ కొమ్మాది మారికవలస దాటిన వెంటనే గాయత్రి విద్యా పరిషత్ హాస్పిటల్ ప్రతిరోజు అనేక వందల మంది ఏదో ఒక అనారోగ్యములతో గాయత్రి హాస్పిటల్లో ట్రీట్మెంట్ కోసం అనేక దూర ప్రాంతాల నుండి ట్రీట్మెంట్ కోసం వస్తూ వెళ్తూ ఉంటారు అటువంటి గాయత్రి హాస్పిటల్ ఎదురుగా రోగులు పబ్లిక్కు రోడ్డు క్రాస్ చేయడానికి ఇబ్బందికరముగా ఉంటుందని రోగులు పబ్లిక్కు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే ఎటువంటి స్పీడ్ బ్రేకర్లు మరియు స్టాపర్లు లేకపోవడం వల్ల ఈ హైవేపై వచ్చే వాహనాలను దాటేటప్పుడు రోగులకు అక్కడ ఉన్న ప్రజలకు చాలా వచ్చి వెళ్లే వాహనాల వల్ల రోడ్డు దాటేటప్పుడు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది మరియు ప్రమాదకరంగా ఉంటుంది దయచేసి అధికారులు రోగుల పైన మరియు అక్కడ ఉన్న ప్రజల పైన ఆలోచన చేసి ఆ గాయత్రి హాస్పిటల్ ఎదురుగా దాటే విధముగా పబ్లిక్ కి మరియు రోగులకు ఇబ్బంది లేకుండా స్టాపర్ లు మరియు వాహనాలకు స్లో అయ్యేటట్లుగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తారని ప్రభుత్వాధికారులైన ప్రతి ఒక్కరికి చేతులెత్తి నమస్కరించి ప్రతి ఒక్కరిని కన్నీటితో ప్రార్థిస్తున్నాము మరియు ఆ రోడ్లు దాటేటప్పుడు అనేకమందికి వాహనదారుల ద్వారా ప్రమాదాలు కూడా జరుగుతూ ఉన్నాయి దయచేసి ప్రభుత్వ అధికారులైన మీరు మా యందు దయ ఉంచి స్పీడ్ బ్రేకర్లను మరియు స్టాపర్లను అక్కడ ఏర్పాటు చేస్తారని అధికారులైన మిమ్మల్ని అనేక విధాలుగా ప్రార్థిస్తున్నాము కొమ్మాది దాటిన తర్వాత గాయత్రి విద్యా పరిషత్ హాస్పిటల్ గాయత్రి హాస్పిటల్ అంటారు దయచేసి సహాయం చేస్తారని అధికారులకు విన్నవించుకుంటున్నాము

## ప్రభుత్వ విభాగాల్లో వేతన సవరణ కమిటీ పరిగణనను బట్టి దినసరి కార్మికులకు జీత భత్యాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): వికారాబాద్ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నాన్ మాస్టర్ రోల్ ఉద్యోగ వేతన స్థిరీకరణ (ఎన్ఎంఆర్) పై వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న హాజరు పట్టిక(ఎన్ఎంఆర్)లో లేని కార్మికులకు వేతన సవరణ కమిటీ సిఫారసు మేరకు కనీస వేతనాలను అందించాలన్నారునైపుణ్యం, నైపుణ్యం లేని, పాక్షిక నైపుణ్యం కలిగిన దినసరి కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాల పెంపుకు అనుగుణంగా అందించాలన్నారు. గ్రామీణ, మున్సిపల్ పరిధిల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్యా నాయక్, డిహెచ్ఎస్ఓ సత్తార్, డిఎంహెచ్ఓ వెంకటరవణ, విద్యుత్ శాఖ ఎస్ఇ రవి ప్రసాద్, డిబిసిడిఓ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఏసీబీ వలకు

## చిక్కిన మహిళా డీసీటీవో, మరో ట్రాన్స్ పోర్ట్ యజమాని...

### రూ.25వేల లంచం కేసులో ఇద్దరూ అరెస్టు

### న కార్యాలయం, అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ.

### లంచం తీసుకొంటూ ఎ.సి.బి. కి చిక్కిన స్టేట్ ట్యాక్స్ ఉద్యోగి



( జనం రిపోర్టర్ ): హైదారాబాద్ కు చెందిన ఇంటీరియర్ డిజైన్స్ వర్క్ వ్యాపారి అయిన విశ్వేశ్వర్ విశ్వనాథ్ అనే అతను ఇటీవల హైదరాబాద్ నుండి విశాఖపట్నం నకు ప్లేవుడ్ షీట్స్ ను సరఫరా చేసినారు. అయితే, స్టేట్ ట్యాక్స్ డిపార్ట మెంట్, అచ్యుతాపురం సర్కిల్, డివిజన్ %××%, విశాఖపట్నంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేయుచున్న శ్రీమతి కిముడు జయలక్ష్మి, సదరు మెటీరియల్ ను క్యారింగ్ ఇన్వాయిస్ లేకుండా సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తూ విశాఖపట్నంలో వాటిని స్వాధీన పరచుకొని, విశాఖపట్నంలోని శ్రీ కాళేశ్వరి పార్సిల్ సర్వీసు ఆఫీసులో



వాటిని వుంచి, సదరు వ్యాపారిని స్వాధీనం చేసుకొన్న మెటీరియల్ మీద ఎలాంటి తదుపరి చర్య తీసుకొనకుండా, రిలీజ్ చేయడానికి గాను రూ.25,000/- లంచంగా డిమాండు చేసినారు. అయితే బాధితుడు విశ్వేశ్వర విశ్వనాథ్ కు ఆ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక విశాఖపట్నం ఎ.సి.బి అధికారులకు సదరు అధికారిణి పై ఫిర్యాదు చేసినాడు. విశాఖపట్నం ఎ.సి.బి అధికారులు, దానిని వారి . 2. 3/%=జు-ూజదీ-ఙూ%/2025, 2 2 (2) - 2018 25 7 కేసుగా నమోదు చేసి, సదరు అధికారిణి ఆ లంచం డబ్బులను శ్రీ కాళేశ్వరి పార్సిల్ సర్వీసు ఇంచార్జ్ అయిన మామిడిపాక సన్యాసి రాజు ద్వారా, బాధితుని వద్ద నుండి ఈ రోజు అనగా తేది. 30.05.2025 నాడు, తీసుకొంటుండగా, వారివురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అరెస్టు చేసినారు.అరెస్టు కాబడిన ఆ ఇద్దరినీ శనివారం నాడు విశాఖపట్నం లోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు లంచం డబ్బుల కొరకు ఎవరినైనా వేధించినట్లయితే, సంబంధిత స్థానిక %ూజదీ% అధికారులకు గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1064కు గాని లేదా మొబైల్ నంబర్ 94404 40057 కు గాని ల కి కు కానీ తెలియపరచవచ్చు.ప్రజా పౌర సంభందాల అధికారి, ప్రధాన కార్యాలయం, అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ.

## ఎస్పి పై చర్యలు చేపట్టాలి ..ప్రజాసంఘాల నాయకులు..



పొన్నూరు మే 30 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో పోలీసులు ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు ఉమానుషంగా చిత్రహింసలు గురిచేసినా పోలీసులపై చర్యలు చేపట్టాలని ఏపీ సి ఎల్ సి నాయకులు డాక్టర్ టి రాజారావు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మానవ హక్కుల వేదిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ప్రజల రక్షణ కొరకు పోలీసు వ్యవస్థ ఏర్పడిందని పోలీసులే బహిరంగంగా ప్రజలను చిత్రహింసలకు గురి చేయటం దారుణమని ఇది ముమ్మాటికి చట్ట ఉల్లంఘన మని అన్నారు. యువకులు ఎలాంటి నేరస్తులైన చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప బహిరంగంగా చిత్రహింసలు గురి చేయటం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ముగ్గురు యువకులను శిక్షించిన పోలీసు అధికారులపై జిల్లా ఎస్పీ సానుకూలంగా మాట్లాడటం చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలను మానవ హక్కులను ఉల్లంఘిస్తూ ప్రజల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్న పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానంలో కూడా సుమోటోగా ఈ కేసును స్వీకరించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు జి.ఎస్ రాయల్, కే ఎన్ పి ఎస్ నాయకులు తోడేటి శ్రీనివాస్, న్యాయవాది ప్రకాష్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల చలో కలెక్టరేట్ విజయవంతం

### ఉపాధి కూలీల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి

### సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సీనియర్ మేట్ల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రాజు ఎం ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ , సీనియర్ మేట్ల సంఘం జిల్లా నాయకులు రాజు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఈ ఆర్థిక సంవత్సరం జిల్లా మొత్తంగా ఉపాధి కూలీలు 8 వారాల నుంచి పనులు చేస్తున్నా, ఇప్పటికీ ఉపాధి కూలీలకు చేసిన కష్టానికి కూలీ డబ్బులు వారి వారి అకౌంట్లో నేటికీ జమ కాలేదని ఆరోపించారు.గత సంవత్సరాలలో ఉపాధి కూలీలకు పనిముట్లకు డబ్బులు ఇచ్చేది మంచినీళ్లకు డబ్బులు ఇచ్చేది. తీవ్ర ఎండల్లో పని చేస్తే మే నెలలో నూరు రూపాయలకు అదనంగా 30 రూపాయలు జమ చేసి కూలి గిట్టుబాటు విధానాన్ని రద్దు చేయడం జరిగింది .ఈ ఆర్థిక సంవత్సరము ఉపాధి కూలీలకు తక్కువ పని దినాలు చేసుకునేటట్టుగా పనులను కుదింపజేసి సామూహికమైన పనులను మంజూరు చేయకుండా, పేద రైతుల పేరు చెప్పి పనులను ఇస్తే ఆ పనులు ఆ గ్రామ ఉపాధి కూలీలకు సరిపోక, మధ్యలో నిష్క్రమించాల్సిన పరిస్థితి వచ్చింది.జిల్లాలో ఏ పని ప్రదేశానికి వెళ్లి కూలీలను పేస్లిపులు ఇచ్చిన అంశాన్ని అడగగా ఏ పని ప్రదేశం కూలీల గాని ఒక్క పేస్లిప్ కూడా ఇవ్వలేదు ఉపాధి కూలీలకు గ్రామపంచాయతీ వారు పనుల దగ్గర మంచినీళ్లు ఇవ్వాలని రూల్స్ ఉన్న వాటిని ఎక్కడ పాటించలేదు.టెంటు సౌకర్యాలు కూడా లేవు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం తక్కువ నిధులు కేటాయించటం మరియు ఉపాధిని నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు కుతంత్రాలు చేసి పని దినాలను సగానికి సగం తగ్గించడం జరిగింది. జిల్లాలో చాలా గ్రామాలలో ఆరు రోజులు పనులు చేస్తే కూలీలు మూడు రోజుల హాజరు మాత్రమే వేయడం జరిగింది .దీని మూలంగా కూలీలను ప్రభుత్వమే శ్రమదోపిడి చేసే విధంగా కుట్రలు చేస్తా ఉంది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనులను కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడ్డ కాలము నుంచి నేటి వరకు ఆ గ్రామంలో సీనియర్ మేటుగా ఉన్న మహిళా లేదా పురుషుడు ఫీల్డ్ అసిస్టెంట్ మాదిరిగా సంపూర్ణమైన పనులు చేసినా, ఆ కొత్త గ్రామపంచాయతీల కు ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియామకం చేయడం లేదు. కాబట్టి కొత్త గ్రామపంచాయతీలో పనులు చేయిస్తున్న సీనియర్ మేతలను ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.గడిచిన 8 వారాల పని డబ్బులను తక్షణమే వారి వారి అకౌంట్లో జమ చేయాలని గత సౌకర్యాలన్ కల్పించాలని, పేస్లిప్పులు, రెగ్యులర్గా వారం వారం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.నిత్యవసర వస్తువుల ధరలను పాలక ప్రభుత్వం నిరంతరము పెంచుతూ పోతావుంది. ఆ ధరలకు అనుగుణంగా కూలీరెట్లు మాత్రం 307 రూపాయలకే పరిమితం చేయడం సరైన పద్ధతి కాదు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి కొలత విధానాన్ని రద్దు పరచాలి సామాజిక తనిఖీల పేరు చెప్పి ఈజీఎస్ సిబ్బందిని ఇబ్బంది పెట్టే విధంగా ప్రభుత్వం తీసుకుంటా ఉంది ఈ సామాజిక తనిఖీలను చేసే దానికంటే ముందు ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి. ఫీల్డ్ అసిస్టెంట్లకు రెగ్యులర్గా నెలకు 26 వేల రూపాయల జీతాన్ని ఇవ్వాలని,కొత్త గ్రామపంచాయతీలో ఉపాధి పనులను చేయిస్తున్న సీనియర్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకొని నెలకు 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఏపీ డి ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్ దేవన్న ఎల్ఐసి వెంకటస్వామి ఏ నిరంజన్ ముత్యాలు మద్దిలేటి శంకర్ జి శంకరయ్య మహిళా కూలీలు లలితమ్మ లక్ష్మి దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ): నవాబ్ పేట్ మండలం పరిధిలోని గేట్ వనంపల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయిన సంఘటన నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది.నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణంలోని శివరాం నగర్ కాలనీకి చెందిన నాలాపురం సుధాకర్ (43) గురువారం రాత్రి ద్విచక్ర వాహనం పై మోమిన్ పేట్ నుండి వికారాబాద్ వస్తుండగా గేట్ వనంపల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి సుధాకర్ కు తీవ్ర గాయాలు కావడంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియ ఆసుపత్రికి తరలించారు.శుక్రవారం ఉదయం సుధాకర్ చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

## ప్రాణాలైనా అర్పిస్తాం ముసలమ్మ తల్లి ఆలయ స్థలాన్ని కాపాడుకుంటాం

### ముసలమ్మ ఆలయం ఎదుట మౌన ప్రదర్శన చేసిన భక్తులు.

బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ): చెరువుకి గండి పడినప్పుడు అందులోకి దూకి బుక్కరాయసముద్రం గ్రామం కోసం ప్రాణత్యాగం చేసి గ్రామాన్ని కాపాడిన ముసలమ్మ దేవాలయ స్థలం కాపాడుకోవడం కోసం అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని బుక్కరాయసముద్రం గ్రామస్తులు, అమ్మవారి భక్తులు స్పష్టం చేశారు. దేవాలయ స్థలం 25 సెంట్లు కొందరు వ్యక్తులు ఆన్లైన్లో ఎక్కించుకున్నారని తెలియడంతో ఆందోళన చెందిన భక్తులు శుక్రవారం వందల సంఖ్యలో దేవాలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఎదుట మౌన ప్రదర్శన నిర్వహించారు. దేవాలయ స్థలం కాజేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. భక్తులు గ్రామస్తులు ఐకమత్యంతో పోరాటాలు చేసి అమ్మవారి స్థలాన్ని కాపాడుకోడానికి ఎందాకైనా పోరాడదామని అని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సూర్యనారాయణ రెడ్డి సుశీలమ్మ నారాయణస్వామి లక్ష్మీనారాయణ రామకృష్ణ మల్లికార్జున గొట్లూరు సురేష్ , బండి బాలు అనంతసాగరం నగేష్ , తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత 5వ వార్డులో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని 5,వ వార్డులో శుక్రవారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వైద్యురాలు రూప శ్రీ ఆశ వర్కర్లు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది కాలంలోని మురుగునీటిపై బ్లీచింగ్ పౌడర్ చల్లారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యురాలు రూప శ్రీ కాలనీవాసులకు సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లోని డ్రమ్ములు, టెంకాయ చిప్పలు, టైర్లలో నీటిని నిల్వ ఉంచడం వల్ల అందులో దోమలు పెరిగి పలు రకాల వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. ముఖ్యంగా ఈ సీజన్ లో డెంగీ వ్యాధి ప్రబలే అవకాశమునందున కాలనీవాసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అధికారి అలుగు వర్షిని,ని సస్పెండ్ చేయాలి....బొంకూరి మధురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 30. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాల కార్యదర్శి, ఐఏఎస్ అధికారి అలుగు వర్షినిని ఉద్యోగం నుండి, తక్షణమే సస్పెండ్ చేయాలని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, దళిత వర్గాల్లోని పేద బీద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ విద్యార్థిని, విద్యార్థులకు చదువులు దూరం చేసే విధంగా విద్యార్థులకు చదువుకోకుండా కుట్రపూరితంగా అలుగు వర్షిని వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గురుకుల పాఠశాలలో విద్యనార్ధించేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన బీద పేద విద్యార్థుల చేత మరుగుదొడ్లు కడిగించడం, అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థుల చేత టాయిలెట్స్ కడిగిస్తే తప్పేంటి అంటూ, సమర్ధించు కోవడానికి ప్రయత్నిస్తున్న అలుగు వర్షిని చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గురుకుల పాఠశాల కార్యదర్శిగా పనికిరారని అన్నారు. పిల్లల చేత మరుగుదొడ్డి కడిగిస్తున్నారు ఇతరత్రా పనులు చేయిస్తున్నారని విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే వారికి నోటీసులు ఇస్తామంటూ బెదిరించడం సరి అయింది కాదన్నారు. అలుగు వర్షిని లాంటి అధికారి గురుకుల పాఠశాలలకు కార్యదర్శిగా ఉంటే విద్యార్థినీ, విద్యార్థులకు చదువు రాకపోగా మరుగుదొడ్లు కడగడానికే పరిమితం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టలేక , తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా చూసుకోవాలన్న ఆశతో ఆయ ప్రయాసలకోర్చి గురుకుల పాఠశాలలో చేర్పిస్తే అలుగు వర్షిని లాంటి అధికారి విద్యార్థినీ, విద్యార్థులను మరుగుదొడ్లు కడిగిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తున్నారని, తక్షణమే సస్పెండ్ చేయాలని లేదా గురుకుల పాఠశాల నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల పట్ల అలుగు వర్షిని వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు.

## చట్టాలు జీవోలను రక్షించకపోతే జాతి మనుగడే ఉండదు. కూనవరం జడ్పీటీసీ గుజ్జా.విజయబాబు



ఎట్టపాక(జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా ,చింతూరు మండలం మన ఆదివాసి చట్టాలను జీవోలను రక్షించకపోతే జీవన మనుగడే కరువైపోతుందని, రోజుకో చట్టాన్ని రోజుకో జీవోని తొలగిస్తూ 5వ షెడ్యూల్ ప్రాంతం నుండి ఆదివాసులను దూరం చేయడానికి ప్రభుత్వాలు చేస్తున్న కుట్రగా పరిగణించాలని చింతూరు ఐటీడీఏ ఎదురుగా ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 16వ రోజు దీక్షలో కూనవరం జడ్పిటిసి గుజ్జ విజయబాబు పాల్గొని తమ మద్దత్తు తెలిజేస్తూ ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు.16వ రోజు దీక్షలను శ్యామల సుబ్బయ్య మాస్టారు ప్రారంభించగా కూనవరం మండలం జగ్గవరం,



అయ్యవారిగూడెం,కొండయిగూడెం,యూత్ మరియు పెద్దలు పాల్గొనగా యూత్ నాయకులు కరక రాజ్ కుమార్ మాట్లాడుతూ మాలాంటి ఆదివాసి నిరుద్యోగులు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో ఉన్నారని ఆదివాసి జేఏసీ చేస్తున్న ఈ దీక్షలకు ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని,యువతరం తలుసుకుంటే ఎంతటి ప్రభుత్వాలైనా దిగి రావాల్సిందేనని యువతరం ఆదివాసీ జేఏసీ చేస్తున్న రిలే నిరాహార దిక్షలకు పాల్గొని మన సత్త ఏంటో పాలకులకు తెలియజేయాలనీ యూవతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఏసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా,చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, మండల ప్రజా ప్రతినిధులు కట్టం.లక్ష్మి, తెల్లం.నిరోషా, కరక.వెంకన్నబాబు, మడకం.పూర్ణ, అలాగే వీఆర్పురం నాయక పోడు సంఘం నాయకులు వేటకాని.మల్లయ్య,సోడే కన్నయ్య, మడకం మల్లయ్య, మిరియాల రమేష్, నూపా శేఖర్, మడకం శివ, సోడే జోగారావు, సోడే వీరబాబు, పద్దం రాజు, మడకం నాగరాజు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు గ్రామ కమిటీల ఏర్పాటుకై నల్లబెల్లి మండల కమిటీ చైర్మన్ గా మేడిపల్లి సుధాకర్ ఏకగ్రీవంగాఎన్నిక



వరంగల్: ( జనం రిపోర్టర్ ) : నల్లబెల్లి మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు కస్తూరి రవీందర్ , సంఘ సభ్యులు అందరూ నల్లబెల్లిలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని తేదీ 15 ఏప్రిల్ 2022 రోజు ఏర్పాటు చేసుకున్న కమిటీ కాలపరిమితి ముగిసినందున మళ్లీ కమిటీల ఎన్నికలు నిర్వహించడం కోసం ఎన్నికల కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎన్నిక కాబడిన ఎన్నికల కమిటీ. మేడిపల్లి సుధాకర్ - ఎన్నికల కమిటీ చైర్మన్ ఆకుల మధు - ఎన్నికల కమిటీ సభ్యులు జంగిలి మోహన్ - ఎన్నికల కమిటీ సభ్యులు పెరుగు కృష్ణమూర్తి - ఎన్నికల కమిటీ సభ్యులు మేడిపల్లి ప్రభాకర్ - ఎన్నికల కమిటీ సభ్యులు.సమావేశంలో పాల్గొన్న సభ్యుల అందరి అంగీకారంతో ఈ ఎన్నికల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నల్లబెల్లి మండలంలో ఉన్న గ్రామల కమిటీలను ఈ ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించబడును. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నిక కాబడిన గ్రామ కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు వారి ఓటుతో మండల కమిటీని ఎన్నుకోబడును. పైన పేర్కొన్న ఎన్నికల కమిటీ అందరి సంఘ సభ్యులు అంగీకారంతో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినందున మున్నూరు కాపు కుల సోదరులు కుల బంధువులు అందరూ ఈ ఎన్నికల కమిటీకి తప్పనిసరిగా సహకరించాలి.ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు ఆకుల సాంబరావు, ప్రధాన కార్యదర్శి కొలగాని రామారావు, పెరుగు లక్ష్మయ్య మోట్టే రాజు, జంగిలి విజేందర్, కొలగాని రామన్న, కొలగాని సాంబయ్య, జంగిలి మోహన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘణంగా జన్మదిన వేడుకలు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 30. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా, శుక్రవారం రామగుండం శాసన సభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారంగా, రామగుండం నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఖని ప్రధాన చౌరస్తాలో సుమారుగా 400 మందికి పైగా నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు బొంతల రాజేష్ మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ, నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్రంలో పెట్టుబడుల గురించి తపిస్తూ , రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా నాయకుల సమక్షంలో నిరుపేదలతో కలిసి ఇట్టి మహత్తర కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మహిళా, మైనారిటీ, ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్, సోషల్ మీడియా నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.



## లాజరు బాబును సన్మానించిన ఆర్కే ఫౌండేషన్..



పొన్నూరు మే 30 . జనం రిపోర్టర్: సమాజ సేవలో ఎంతో మందిని ఆదరించి పలువురికి ఆదర్శంగా నిలిచి, ఫౌండేషన్ ప్రారంభించిన అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు శక్తివంచన లేకుండా నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ నిడుబ్రోలు వారి ఆధ్వర్యంలో 2024, ప్రకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన (విజయవాడ వరదలకు) వందల మందిని ఆపదలో ఆదరించి, ఆకలితో అలమటిస్తున్న ఎంతో మందికి ఆకలి తీర్చి, ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు అందించి, 2025 మార్చి నెలలో ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా టీబి పేషెంట్లకు దుప్పట్ల పంపిణీ చేసి అనేకుల మన్నలను పొందిన ఆర్కే ఫౌండేషన్ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలి అని ఆశిస్తున్నాం, పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన స్కూలు ప్రధానోపాధ్యాయుని సన్మానించడం మా ఫౌండేషన్ ధన్యతగా, ఆధిక్యతగా భావిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపక, అధ్యక్షులు అన్నారు. 2024 -2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళిక బద్ధంగా కృషిచేసిన శ్రీరామ మున్సిపల్ హై స్కూల్ పొన్నూరు ప్రధానోపాధ్యాయులు కాకుమాను లాజర్ బాబును ఆర్కే ఫౌండేషన్ సభ్యులు, మరికొందరు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ అనతి కాలంలో స్కూలులో ఎన్నో సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, స్కూలు ప్రారంభించిన నాటి నుండి నేటివరకు ఎన్నడు సాధించినటువంటి అత్యధికమైన నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించి, పొన్నూరు మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం తనకు ఎంతో గర్వకారణంగాను, ఆర్కే పౌండేషన్ ద్వారా సన్మానించబడటం నాకెంతో సంతోషంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో, విద్యార్థులు కష్టపడి చదవడంతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించగలిగామన్నారు.

## సబ్ స్టేషన్ లో ఆపరేటర్ ఉద్యోగాన్ని అమ్మినది ఎవరు.అమ్మించినది ఎవరు.

### ఈ ఉద్యోగం వల్ల దళిత కుటుంబం అప్పుల భారం అయిపోయింది

బుక్కరాయ సముద్రం ( జనం రిపోర్టర్ ) : అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఓ సబ్ స్టేషన్ ఆపరేటర్ ఉద్యోగాన్ని దళితులకు కేటాయించిన ఉద్యోగాన్ని బజార్లో వేలం వేసి ఏడు లక్షల కి అమ్మేశారు.ఆ మ్మిన నేత పదవి కాలం ఐదేళ్ళు. ఉద్యోగాన్ని అమ్మగా వచ్చిన మొత్తం రూ.7.00 లక్షలు ం వడ్డీకి ఇతరులకు ఇస్తే 8.40 లక్షలు వస్తుందిఉద్యోగం కొన్న దళితునికి మిగిలేది అప్పులే.చిన్న ఉద్యోగాల కోసం పోటీ ఉండడంతోమధ్యవర్తులకు భలే చౌక భేరం తగిలింది.నాయకులకు లక్షల్లో గిట్టుబాటు ఉద్యోగాన్ని కొన్న వ్యక్తి అప్పులు పాలై ఇబ్బందులు పడిన సంబంధం లేదు అమ్మినోళ్ళకు ఉద్యోగాలను అంగడిలో సరుకు లాగ లాభం కోసం అమ్మేస్తున్నారు.అమ్మే వాళ్ళకి మనాతన భేదం లేదు సామాజిక తరగతులకు సంబంధించి వారిని తొందరగా బురిడీ కొట్టించవచ్చునని ఆ తరగతులకు చెందిన వారినే మధ్యవర్తులుగా ఉన్నారు. ఒక అంగన్వాడీ ఆయా పోస్ట్ ని సొంత పార్టీ వాళ్లకు కాకుండా ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తికి రెండు లక్షల రూపాయలకు అమ్మేసుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయికోట్లు సంపాదనకు రాజకీయాల్లోకి వచ్చేది పెట్టుబడి పెట్టి గెలవడానికి కోట్ల లో ఖర్చు పెడుతున్నారు.గెలిచిన వాళ్ళు చిన్న ఉద్యోగాలను రెండు లక్షల నుంచి పది లక్షల వరకు అమ్ముకుంటున్నారు.ఉద్యోగం వచ్చిందని సంతోషమా ? జీవిత కాలం వడ్డీలు కట్టుకుంటూ కునారిల్లడమా?నెల నెలా వడ్డీ గుదిబండ మోయడమా.ఒక ఎస్సీ చిరు ఉద్యోగాన్ని7 లక్షలకు అమ్మినది ఎవరు.నెలకు వచ్చే జీతం 18 వేలుఇచ్చిన 7 లక్షల లంచానికి కట్టాల్సిన వడ్డీ నెలకు 14 వేలుఓ నేత పదవీ కాలం 5ఏళ్లకు ఉద్యోగం కొన్న దళితునికి రూ. 7.0 లక్షలకు వడ్డీ రూ.8.40 లక్షలు,రూ.7.00 లక్షల అసలు మొత్తం రు.15.40 లక్షలు అవుతుంది.ఈ ఐదేళ్ళకు ఉద్యోగం కొన్న దళితునికి నెల జీతం రూ.18,000 చొప్పున జీతం ఐదేళ్లకు రూ. 10.80 లక్షలు వస్తుంది. కొన్న ఉద్యోగం వల్ల ఐదేళ్ల తర్వాత కూడా రూ.4.60 లక్షల అప్పు భారంతో రోజూ మోయాల్సి వస్తుంది. అమ్మిన నేతకు 8.40 లక్షల వడ్డీ లాభంఅంతిమంగా ఉద్యోగాన్ని అమ్మిన నేతలు, మధ్యవర్తులు లాభ పడుతున్నారు తప్ప ఉద్యోగం కొన్న వ్యక్తులు నష్టాల ఊబిలో కూరుకు పోతున్నారు.

## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ ల వారీగా చేపట్టిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ద్వారా వార్డ్ లలో పారిశుధ్యంలో సమూల మార్పు ఉండాలని, నోడల్ అధికారులు ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ గారు కెవిపి కాలనీ, భాను ప్రసాద్ కాలనీ, శశాంక్ గోయల్ కాలనీల్లో స్పెషల్ శానిటేషన్ పనులు, వెంగళాయపాలెం టిడ్కో గృహ సముదాయాలు, నల్లపాడులోని పలు ప్రాంతాల్లో పర్యటించి, సంబందిత



అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని ప్రజలకు అందించేందుకు వార్డ్ ల వారీగా రెగ్యులర్ గా పని చేసే కార్మికులు కాకుండా అదనంగా కార్మికులు, వాహనాలను కేటాయించామన్నారు. స్పెషల్ శానిటేషన్ ద్వారా ఆయా వార్డ్ లలో ప్రజలు సంతృప్తి చెందేలా పనులు జరిగేలా నోడల్ అధికారులు, ప్రజారోగ్య అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానంగా కాల్వలలో పూడికతీత, డంపింగ్ పాయింట్స్, ఖాళీ స్థలాలపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం నల్లపాడు హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలించారు. నల్లపాడు మెయిన్ రోడ్ నందు రైల్వే స్టేషన్ కి వెళ్లే రోడ్ లో డ్రైన్ నిర్మాణ పనులు నిలిచి పోవడం గమనించి, అధికారులను అడిగి తెలుసుకొని, వెంటనే పనులను ప్రారభించాలని, వర్షాలు ఎక్కువగా ఉంటే సమస్య వస్తుందని అధికారులను ఆదేశించారు. వెంగళాయపాలెంలోని టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించి, నివాసితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని, తక్షణం వీధి దీపాలు ఏర్పాటుకు అంచనాలు సిద్దం చేయాలని డిఈఈని, డ్రైన్లను శుభ్రం చేయాలని, ఖాళీ స్థలాల్లో జంగిల్ క్లియర్ చేయించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.పర్యటనలో టిడ్కో ఎస్ఈ ఉమాశంకరశాస్త్రి, ఈఈ కోటేశ్వరరావు, కార్పొరేటర్ కె.గురవయ్య, జిఎంసి డిఈఈ శ్రీనివాస్, టిడ్కో డిఈఈ సేతుబాబు, ఎస్ఎస్ రాజేష్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల జనన నియంత్రణ.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల జనన నియంత్రణకు(ఏబిసి) సంబంధించి నగరపాలక సంస్థకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తోడ్పాటు అందించడం అభినందనీయమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు అన్నారు. శుక్రవారం నగర కమిషనర్ చాంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పిలుపునిచ్చిన పి4కు స్పందించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయినీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ తరుపున చుక్కపల్లి రాకేష్ ఏబిసికి తోడ్పాటు అందిస్తామని అంగీకార పత్రాన్ని మేయర్, కమిషనర్ గార్లకు అందించారు.ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ గార్లు మాట్లాడుతూ గుంటూరు నగరంలో వీధి కుక్కల సమస్యలపై ప్రజలు పలు వేదికల్లో ఫిర్యాదులు అందిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో పశుసంవర్ధక శాఖ నుండి ప్రత్యేకంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ని కూడా డెప్యుటేషన్ పై తీసుకున్నామని తెలిపారు. నగరంలో షుమారు 30 వేల వీధి కుక్కలు ఉన్నాయని గుర్తించామని, వాటికి తక్షణం జనన నియంత్రణ సర్జరీలు, ర్యాబీస్ వ్యాక్సిన్ చేయించాల్సి ఉందన్నారు. ఏబిసి, యాంటి ర్యాబీస్ వ్యాక్సినేషన్ కోసం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయినీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ లు నెలకు రూ.3 లక్షలు వంతున 10 నెలలపాటు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సదరు నిధులను వినియోగించుకొని రోజువారీ షెడ్యూల్ సిద్దం చేసుకొని, నగరంలో వీధి కుక్కలకు ఏబిసి చేయించడం ద్వారా నగరంలో వీధి కుక్క కాటులు, ర్యాబీస్ వ్యాధి విస్తరణను అడ్డుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిల్లీ పబ్లిక్ స్కూల్, పయనీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం ..దేవి రెడ్డి



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : మహా ప్రవక్త మహమ్మద్ అల్లల్లాహు అలైహి వసల్లం పై చిలుకా ప్రవీణ్ అనుచిత వ్యాఖ్యలు చేయటం దారుణమని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు నియోజకవర్గ కోబి కన్వీనర్ దేవి రెడ్డి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కొందరు యూట్యూబర్లు వాళ్ల పేరు రావడం కోసం నలుగురిలో గుర్తింపు రావడం కోసం మహా ప్రవక్త , మహమ్మదీయులు మీద వాళ్ళకి ఇష్టం వచ్చినట్టుగా అనుచిత వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు.మహా ప్రవక్త పై మాట్లాడేటప్పుడు అతని జీవిత చరిత్ర తెలుసుకోవడం ఎంతో ముఖ్యమనీ అలాకాకుండా మన ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం అనేది చాలా పెద్ద తప్పు దీనిని ది వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఖండిస్తుందని దేవి రెడ్డి అన్నారు.ఇలాంటి కల్పిత యూట్యూబ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది...

### బి ఆర్ ఎస్ పార్టీ లాగా మాయ మాటలు చెప్పే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదు.... ఎమ్మెల్యే విజయ రమణారావు....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మే 30. పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలంలోని లాలపల్లి, ఎలిగేడు,ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గుల పోసి, ఇండ్ల పట్టాలు అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ...ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది..పేదల సొంతింటి కల సహకారం చేస్తాం అని, గత బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో పేదలను మోసం చేసి ప్రజాధనాన్ని దోచుకున్నారు,.గత బి ఆర్ ఎస్ పార్టీ లాగా మాయ మాటలు చెప్పే పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ కాదు అని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేసి తీరుతాం అన్నారు...ఎలిగేడు నుండి లాలపల్లి వరకు 3 కోట్ల తో రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం, లాలపల్లి నుండి చీమల పేట వరకు బీటీ రోడ్డు పూర్తి చేసుకున్నాం, ఎలిగేడు మండల కేంద్రం లో సీసీ రోడ్లు,డ్రైనేజీ ల కోసం కోటి రూపాయల నిధులు ఖర్చు చేశాం, ఎలిగేడు బైపాస్ నుండి సుల్తాన్ పూర్ వరకు రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం అన్నారు.ఎలిగేడు మండలాన్ని అభివృద్ధి కి కృషి చేస్తున్నాం, త్వరలోనే పోలీస్ స్టేషన్ ను ప్రారంభం చేయబోతున్నాం, పెద్దపల్లి నియోజకవర్గం లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు,అయితే ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నిర్మాణం చేసుకోవాలని కోరారు.ఎలిగేడు మండల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు ను పూర్తి చేసింది. ధాన్యం తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం, ఇన్ని కార్యక్రమాలు ను సంపూర్ణంగా పూర్తి చేస్తున్నామంటే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండ ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ , ఎంపీడీఓ, ఈ ఈ, హౌసింగ్ అధికారులు, ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాలా సంతోష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, వెంకటశ్వర్ రావు, సత్తన్న, మనోహర్ రావు, రమేష్, రాంచంద్రం రెడ్డి, అంజయ్య, వెంకట్ రెడ్డి, కారణతి,మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధికి కృషిు జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి

### మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి



నందలూరు,(జనం రిపోర్టర్) :ఉమ్మడి అన్నమయ్య జిల్లా పరిషత్ అధ్యక్షులు ముత్యాల రామ్ గోవింద్ రెడ్డి ని శుక్రవారం నందలూరు మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ పదవిని స్వీకరించిన తర్వాత మొదటిసారిగా జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి శుభ అభినందనలు తెలిపారు. అనంతరం నందలూరు మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన జడ్పీ చైర్మన్ నందలూరు మండల అభివృద్ధి పనుల విషయంగా తన వంతు బాధ్యతగా ఎల్లవేళల సహాయ సహకారాలు అందించడానికి ప్రజా సేవలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్ మరియు తదితరులు పాల్గొనడం జరిగినది.

## డీసీఎం ఢీ కొని వ్యక్తి మృతి...!!

### డ్రైవర్ నిర్లక్ష్యమే అని స్థానికుల..కుటుంబ సభ్యుల ఆరోపణ...!!

ఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నా పోలీసులు...!!

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్న ఎస్ఐ అరుణ్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్) :నవాబుపేట మండల కేంద్రంలోని వట్టిమేనపల్లి గ్రామానికి చెందిన గొల్ల కృష్ణయ్య వయసు 55 వట్టిమినపల్లి పశువులను మేపుకుంటూ రోడ్డు ప్రక్కన నిలబడ్డాడు.మేడ్చల్ కొంపల్లి నుండి వస్తున్న %ూ.12.ఖణ%4540డీసీఎం డ్రైవర్ సందీప్, క్లీనర్ ప్రవీణ్. వట్టిమేనపల్లి పులుమామిడి గేటు మధ్యలో పశువులను కాస్తున్న గొల్లకిష్టయ్యను ఢీకొట్టగా స్పాట్లో మృతి. డిసిఎం డ్రైవర్ మద్యం మత్తులో ఉండి వాహనాన్ని నడపడం వల్లనే నా భర్త మరణించాడు అని స్వరూప బోరున ఏర్వసాగినాది, ఆయనకు ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు, పశువులను మేపుకుంటూ ఆవులకు పాలు పిండి అమ్ముకుని బ్రతికే వరమని ఆమె అన్నారు. నా భర్త లేని చోటు నాకు ఎవరు దిక్కు అని ఆమె పోలీస్ అధికారులను ప్రాధేయ పడుకుంటూ బోరుణ విలపిస్తుంది. నా భర్తను విషయంతో ఢీ కొట్టిన వారిని జైలుకు తప్పకుండా పంపాలని లేదా నా బ్రతుకు వారి పూర్తి బాధ్యత వహించాలని స్వరూప కుమారుడు అధికారులను పేర్కొన్నారు. వెంటనే ఎస్సై అరుణ్ కుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. వెంటనే డిసిఎం డ్రైవర్ క్లీనర్ లను అదుపులోకి తీసుకొని విచారించారు. భార్య ఫిర్యాదు మేరకు మీకు సరైన న్యాయం చేస్తామని మృత్తిని భార్య సరుప తో మాట్లాడిను భార్య స్వరూప మాట్లాడుతూ మాది బీద కుటుంబం పశువులను మేపి మా భర్త మాకు ధైర్యంగా ఉండేవాడు మాకు ఇల్లు లేదు భూమి లేదు బీద కుటుంబానికి చెందిన వారమని మా కుటుంబాన్ని ఎవరు పోషిస్తారని మాకు ఒక కుమారుడు మాకు తగిన న్యాయం చేయాలని ఎస్ఐ ని కోరినారు వెంటనే ఎస్ఐ మాట్లాడుతూ మీకు డీసీఎం డ్రైవర్ పై కేసు నమోదు చేసి మీకు న్యాయం చేసే విధంగా చూస్తామని ఎస్సై అన్నారు. జరిగిన సంఘటన విచారణ చేసి మృతి చెందిన సంఘటనను పరిశీలించి పంచనామ చేసి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.



# పెద్దపల్లి పట్టణ రజక సంఘం అధర్యంలో

**మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డిని మాదేలేశ్వరా జాతరకు రావాలని ఆహ్వానం....**



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:మే 30.శుక్రవారం పెద్దపల్లి పట్టణ రజక సంఘము అధ్యక్షులు బొడ్డుపల్లి రాముర్తి శ్రీ మాదేలేశ్వరా జాతరకు రావాలని ఆహ్వాన పత్రిక మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి గనివాసం లో వారికీ ఇవ్వడం జరిగింది.నూతనంగా రజక కుల సంఘం అధ్యక్షులు గా నియమితులైన బొడ్డపల్లి రామూర్తి కి గుజ్జుల రామకృష్ణారెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం, ఓబీసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి, పర్స సమ్మయ్య, గాదె రంజిత్ రెడ్డి, బెజ్జంకి దిలీప్, రాపర్తి గోపి, బొడ్డుపల్లి శ్రీనివాస్, గుడికందుల సాయి, సందీప్ లు పాల్గొన్నారు.

# 90వ వార్డ్ కార్పొరేటర్ బాటలి?? వార్డ్ లో మౌలిక వసతులకు పెద్ద పీట ??

90 వార్డ్ లో అభివృద్ధి పరవళ్లు అందరికీ నమస్కారం ??

రోజు అనగా 30-05-2025 వ తేదీన.



( జనం రిపోర్టర్ ): 90 వార్డ్ సీతారామరాజు నగర్, కాలనీ, కాలనీ వాసుల అభ్యర్థన మేర కాలనీ నందు విచ్చిన్న మైన రోడ్లు మరియు కాలువలు సమస్య ను పరిష్కరించాలని 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ గారి దృష్టికి తీసుకురాగా బొమ్మిడి రమణ గారు స్పందించి, పశ్చిమ నియోకవర్గం శాసనసభ్యులు శ్రీ గణబాబు గారి సూచన మేరకు కోటీ తొంబై లక్షల (1,90,00,000) జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, నేడు మేయర్ పీల శ్రీనివాస్ రావు గారు, బొమ్మిడి రమణ గారు కలిపి శంకుస్థాపన చేయడం జరిగింది.లివన్నో ఏళ్లుగా ఉన్న ఈ సమస్య ను తీర్చుతున్నందుకు పెద్ద ఎత్తున జై జై లు పలికారుఈ కార్యక్రమంలో , జీవీఎంసీ జోనల్ కమిషనర్ , పబ్లిక్ వర్క్స్ విభాగం %ూ.జు , జు జు,ణజు,ాజు% వెంకట లక్ష్మీ, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ,సీతారామరాజు నగర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస రాజు గారు,వార్డ్ అధ్యక్షుడు అరుణ్ మళ్ల అప్పారావు గారు, సోమేష్, విశాఖపట్నం పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, సీనియర్ నాయకులు ఎలమంచిలి కిషోర్, పిల్లల మాణిక్యం, భరత్ , విల్ల సత్యనారాయణ, రాము,తిరుపతి రాజు, అజయ్, కిరణ్, మున్నా, శ్రీను , జగదీష్, జగన్, సతీష్, ,బలిరెడ్డి నాగేశ్వరరావు జ్యోతి, వెంకట లక్ష్మీ, పెద్ద ఎత్తున కాలనీ వాసులు,మహిళలు పాల్గొన్నారు. సదా మీ సేవలో,బొమ్మిడి రమణ,90వ వార్డ్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబెర్,జీవీఎంసీ.

# నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ): అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో మండల రైతులకు 50 శాతం సబ్సిడీతో జనుము జీలుగు విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూసారం పెంచి వారి పెట్టుబడి ఖర్చులు తగ్గి లాభదాయకమైన వ్యవసాయానికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రంగాల్లో తోడ్పాటును అందిస్తోందని నాయకులు అధికారులు కూడా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు త్వరలోనే విశాల సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో నాణ్యమైన వరి విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు..అవసరమున్న అర్హులైన రైతులు సమీప సహకార సంఘాన్ని సంప్రదించాలని కోరారు. నకిలీ విత్తనాలతో మోసపోకుండా జాగ్రత్త వహించాలన్నారు అధికారులు కూడా నకిలీ విత్తనాల కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో గల పేరాయిగూడెం గ్రామాన్ని సందర్శించి, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అదనపు భవనాల పనులను పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అదే గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన నార్లపాటి బాబు గారి కుమారుడు నవీన్-సౌజన్య నూతన దంపతులను ఆశీర్వదించి అక్కడ నుండి నార్లపాటి రాంబాబు కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# గొంతులు పూడ్చండి మహాప్రభువు...



చాట్రాయి, ( జనం రిపోర్టర్ ): ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం పర్వతాపురంలో, నర్సాపురం నుంచి చిన్నంపేట వేళ్ళు ఆర్ బి రోడ్డులో పర్వతపురం గ్రామం వద్ద కాల్వర్టు గోతులు ఏర్పడి ప్రయాణ చొదకులకు ఇబ్బందిగా మారింది. కొద్దిపాటి వర్షానికి గోతులలో నీరుచేరి ప్రమాదాలకీ కారణమవుతున్నాయి.సరైన ఇంజనీరింగ్ నైపుణ్యత లేకపోవడం వలన రోడ్డు కు సమాంతరంగా కాకుండా లోతుగా కాల్వర్టు నిర్మిచినందున, వర్షకాలంలో తెలంగాణ నుంచి నల్లచెరువు ద్వారా వచ్చే మిగులు జలాలు ఈ కలవర్ట్ పై నుండి ప్రవహించి గోతులు మాయంగా మారింది.కావున ఈ యొక్క కలవర్ట్ ఎత్తు పెంచి నూతనంగా వంతెన నిర్మించి ప్రమాదలకు తావులేకుండా చేయాలనీ గృహనిర్మాణ శాఖ, చామాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పర్వతపురం ప్రజలు కోరుకుంటున్నారు.

# పొన్నూరులో ఏ ఈ ఎల్ సి చర్చి వద్ద ఉద్రిక్తత.. చర్చిలో ఘర్షణ వాతావరణం..పోలీసుల రంగ ప్రవేశం..

ఆదిపత్య పోరు పై నువ్వా!. నేనా!.

ఏ ఎల్ సి నీ బ్రష్టు పట్టిస్తున్న దైవజనులు..



పొన్నూరు మే 30. జనం రిపోర్టర్: ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్( ఏ ఈ ఎల్ సి) పై ఆధిపత్య పోరు కు నువ్వా నేనా అంటూ వర్గాలను ఏర్పరచుకొని నేనంటే నేనే అంటూ పవిత్ర దేవాలయంలో బోధకులే ఘర్షణలకు దిగి దాడులు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఏ ఈ ఎల్ సి గుంటూరు సినడ్ ఆధిపత్య పోరుకు శతాబ్దాల చరిత్ర కలిగిన ఏ ఈ ఎల్ సి ని తామే సొంతం చేసుకోవాలని ఒకరికి ఒకరు కోర్టు మెట్లు ఎక్కారు. ఈ నేపథ్యంలో హైకోర్టు విచారణ చేపట్టి ఏ.ఈ ఎల్.సి ఆధిపత్య పోరుకు చెక్కు పెట్టింది. విచారించేందుకు సుప్రీంకోర్టు మాజీ జడ్జిని నియమించి విచారణ అనంతరం ఎన్నికలు నిర్వహిస్తామని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఓవర్గం పాత పొన్నూరు లూథరన్ దేవాలయంలో తన వర్గీయులను పిలుచుకొని సమావేశాలు అనంతరం ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో మరో వర్గీయులు జిల్లా అధికారులకు సమాచారం అందించి చర్చిలోకి రంగ ప్రవేశం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న సమస్యను బహిరంగంగా సమావేశాలు పెట్టి ఎన్నికల నిర్వహించటం విరుద్ధమని అడ్డుకున్నారు. ఒకరిపై ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేసుకుంటూ వాదులాడుకున్నారు. సమాచారం అందుకున్న జిల్లా అధికారులు స్థానిక అర్బన్ సీఐ వీరనాయక్ సమాచారం ఇవ్వగా ఆయన సిబ్బందితో కలిసి చర్చి ప్రాంగణానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సమర్థించారు. సమస్యను శాంతివంతంగా పరిష్కరించుకోవాలని వాదులాడుకొని ఘర్షణలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఇరువర్గాలను హెచ్చరించారు. వాదలాడుకున్న అనంతరం ఇది సమావేశాలు మాత్రమే నని చర్చిలో సమావేశాలు నిర్వహించిన వర్గీయులు రాతపూర్వకంగా ఇచ్చారు. దీంతో శాంతించిన మరో వర్గం అర్బన్ సీఐ వీర నాయక్ సూచనల మేరకు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఏది ఏమైనా శతాబ్దాల చరిత్ర కలిగిన ఏఈ ఎల్ సి అధినాయకత్వ పోరులో యావత్తు క్రైస్తవ్యాన్ని బ్రష్టు పట్టిస్తున్న నాయకులను సమాజము నుండి వెలివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వైభవంగా శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట.. భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు...

దశాబ్దాల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసిన గౌడ కులస్తులు..





చిగురుమామిడి( జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం ఉదయం నుండి అర్చకులు శ్రీరామక శ్రీనివాస్ శర్మ, మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని పునప్రతిష్ఠించినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్ లు తెలిపారు.జూన్ 1న పోచమ్మ బోనాలు,జూన్ 2నజోగు తిరుగుట,3న ఎల్లమ్మ బోనాలు,ఘట్టం తీయుట,4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వారం రోజులపాటు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని భక్తులను గౌడ సంఘ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్,నారగోని శ్రీనివాస్, బుర్ర సదానందం,పైడిపల్లి కుమార్,పైడిపల్లి రాములు, కొమ్మరే లక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న,తోడేటి శ్రీనివాస్,పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,మార్క రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందుర్తిలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన...

**మూడు రోజులపాటు కళాకారుల ఆట,పాట,మాట..**

**సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కళాకారులు.. కళాకారులకు సర్టిఫికెట్లు అందజేత...**



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శ్రీరామ బ్రహ్మంగారి భక్తమండలి కళాబృందం కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి చిరుతల రామాయణ పట్టాభిషేకం నాటకాన్ని ప్రదర్శించారు.మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వ్యధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీరాముడి వేషధారణలో పులి కిషన్,దశరథుడి వేషధారణలో గట్టు లచ్చయ్య,లక్ష్మణుడి వేషధారణలో జంగ కొమురయ్య, సీతా దేవి పాత్రలో పులి అంజలి,తదితరులు తమ వేషధారణతో ఆకట్టుకున్నారు.దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సందర్భంగా పలువురు హాజరై ప్రాచీన కళలను సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు.రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలను చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాకారులకు రాష్ట్ర అధ్యక్షులు బొల్లె కొమురయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లె కొమరయ్య,మాజీ జెడ్పిటిసి అందే స్వామి, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,కళాకారులు గట్టు లచ్చయ్య,పులి కిషన్, చింతపూల కనకయ్య,జంగ కొమురయ్య,పులి అంజలి, చింతపుల ఈశ్వరయ్య,గుడికందుల రాములు,గట్టు భాస్కర్,గట్టు మొగిలి,చింతపూల రవీందర్ చింతపూల సాయిలు చింతపుల రమేష్, శంకర్,కుట్ల మొగిలి కుట్ల కొమరయ్య జంగ నరసయ్య, బుర్ర కుమారస్వామి,సంపత్, నరసయ్య తదితరులు వివిధ రకాల వేషధారణలో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు.

# : యోగాపై అవగాహన ర్యాలీ

యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, శారీరక దారుఢ్యాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి వివరించారు




ఏలేశ్వరం, మే 30,( జనం రిపోర్టర్)ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె వి సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన యోగాంధ్ర శిక్షణ ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జి మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, శారీరక దారుఢ్యాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుందని అన్నారు. అలాగే మనసుని ప్రశాంతత కలుగజేస్తుందని అన్నారు. అనంతరం యోగాంధ్ర- 2025 ప్రచారంలో పాల్గొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీగా ముందుకు సాగుతూ ప్రజలకు యోగా పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరిని యోగాంధ్ర దిశగా పయనించాలని ఎంపిపి తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడి యోగాసనాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుసరాజు, మండల వ్యవసాయ అధికారి బి. జ్యోతి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడపలో మహానాడు విజయం మహానాడులో పాల్గొని విజయవంతం చేసిన నియోజకవర్గ టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా





ఏలేశ్వరం, మే 30, (జనం రిపోర్టర్):కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గ,తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా కడపలో మూడు రోజులపాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో నా ఆహ్వానం మేరకు నియోజకవర్గ నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహానాడు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన నియోజవర్గ టిడిపి శ్రేణులు అందరికీ పేరుపేరునా నా ధన్యవాదములు.మన పార్టీ సభ్యుల కుటుంబ పండగ అయిన మహానాడును పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు. ఆధ్వర్యంలో ఈసారి కడపలో వైభవంగా నిర్వహించడం జరిగింది. మన నియోజకవర్గానికి అత్యంత దూరంలో ఉన్న కడపకు నాతో పాటు తరలి వచ్చి మూడు రోజులు మహానాడు లో పాల్గొని. సభ విజయవంతంలో భాగస్వాములైన నా నియోజకవర్గ టిడిపి శ్రేణులు అందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మహానాడు వేదికగా మన నియోజకవర్గ సమస్యలను తీర్మానాల రూపంలో ముఖ్యమంత్రివర్యులు , మన పార్టీ జాతీయ అధ్యక్షుడు అయిన నారా చంద్రబాబు నాయుడుకి తెలియజేయడం జరిగింది. సభను విజయవంతం గా నిర్వహించిన నా సహచర ఎమ్మెల్యే , మిత్రురాలు అయిన రెడ్డప్ప మాధవి రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షులు వారు కార్యకర్తలే పార్టీకి ప్రాణం అని, వారిని కాపాడుకోవడమే ప్రధాన ధ్యేయమని ప్రకటించడం అత్యంత సంతోషకరం. కార్యకర్తల అభివృద్ధికి , సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని ప్రకటించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# పరోపకారాన్ని మించింది ఏదీ లేదు..ఆదివాసి కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేస్తున్న సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి



అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ): పరోపకారానికి మించింది మరొకటి లేదని సనాతన ఆయుర్వేద వైద్య నిపుణురాలు, సామాజిక సేవకురాలు, కవయిత్రి సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి అన్నారు. సరైన రవాణా సౌకర్యం కూడా లేని అటవీ ప్రాంతం ములకలపల్లి మండలంలోని మారుమూల గ్రామమైన కొమరంభీమ్ కాలనీలో పేదరికంతో బాధపడుతున్న 20 ఆదివాసి కుటుంబాలకు బియ్యం నిత్యావసరాలు కూరగాయలు పంపిణీ చేశారు.అలాగే పిల్లలకు బిస్కెట్లు అందించారు. ఈసందర్భంగా సుధారాణి మాట్లాడుతూ నాగరిక సమాజానికి దూరంగా బతుకుతున్న కొండరెడ్లను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని సుధారాణి కోరారు.

# : ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం....



చింతలపూడి ( జనం రిపోర్టర్ ): ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గలో ఆటో డ్రైవర్లకు అవగాహన ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ గతంలో చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణ సాధనాలు రిక్షాలు కాలి నడకన వెళ్లే వాళ్లని ఆధునిక కాలంలో ఆటో రిక్షాలు అందుబాటు లోకి వచ్చిన తర్వాత త్వరితగతిన ప్రజలు వారి యొక్క గమ్యస్థానాలకు చేరాలంటే ప్రతి ఒక్కరు కూడా ఆటో రిక్షాలను ఆశ్రయిస్తున్నారని, ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితి కి మించి ప్రయాణికులను అనుమతించరాదని, ఆటో లను రోడ్డుపై అడ్డంగా ఉండకుండా నిర్మిత ప్రదేశాలలోనే ఆటోలను నిలుపుకోవాలని, ఆటో డ్రైవర్లు ఆటోలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఉండాలి అని,ఆటోలను డ్రైవర్లు ప్రమాద రహితముగా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితముగా గమ్యస్థానాలకు చేర్చాలని,చింతలపూడి పరిసర ప్రాంతాలలో ఆటో డ్రైవర్లు అతి జాగ్రత్తతో ఆటోలను నడపాలని,ఆటో డ్రైవర్ లు రహదారి నియమ నిబంధనలు పాటిస్తూ ఉండాలని అపసవ్య( రాంగ్ రూటులో) దిశగా ఆటోలను నడపరాదని, ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ కలిగి ఉండడం వలన కలిగే ఉపయోగాలను గురించి ఆటో డ్రైవర్లకు ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు. ప్రపంచానికి నువ్వు ఒక్కడివే కాకపోయినా నీ కుటుంబానికి నువ్వే పెద్ద దిక్కు అని, ప్రతి ఒక్కరు గ్రహించి రహదారి నియమ నిబంధనలను పాటిస్తూ ఆటోలను నడపాలని ఆటో డ్రైవర్లకు ఇన్స్పెక్టర్ గహితవు పలికినారు.ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ,జంగారెడ్డి గూడెం డీఎస్పీ రవిచంద్ర యొక్క ఆదేశాలపై చింతలపూడి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, ఎస్ఐ కుటుంబ రావు వారి యొక్క సిబ్బందితో కలిసి చింతలపూడి లో ఆటో డ్రైవర్లతో రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు .

# కుక్కల ద్వారా వచ్చి ప్రాణాంతకంగా మారిన హైడాటిడ్ వ్యాధి దిది

అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ తో కాపాడిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు



గుంటూరు ( జనం రిపోర్టర్ ): డా: వై. కిరణ్ కుమార్ బృందం.......పది లక్షల ఖరీదైన వైద్యం యన్.టి .ఆర్ వైద్య సేవ క్రింద ఉచితవైద్యం ఒంగోలు కి చెందిన ప్రసాద్ అనే పేషంట్ తీవ్రమైన కడుపు నొప్పి తో గత 2 నెలలు గా ఇబ్బంది పడుతూ ఉన్నారు, ఒక రోజు కడుపు నొప్పి తో పాటు కామెర్లు మరి తీవ్రమైన చలి తో కూడిన జ్వరం రావడం వలన ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకుని వెళ్ళారు, అక్కడ డాక్టర్లు పరీక్షించి పెద్ద సమస్య ఉండి అని గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ కి పంపించారు. గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ కి మంగళ వారం రోజు 19 నెంబరు కి రావడంతొ, ప్రొఫెసర్ డా కిరణ్ కుమార్ పరిశీలించి వెంటనే అడ్మిట్ చేసుకొని కొన్ని పరీక్షలు చేయించాక కాలేయం లో నీటి బుడ్డ ) వ్యాధి అని నిర్ధారణ చేసారు, సాధారణంగా ఈ వ్యాధి కుక్కల వలన కలుషితమైన నీరు తాగడం లేదా సరిగా ఉడికించని మాంసం తినడం వలన వస్తూ ఉంటాది. ఈ పేషంట్ కి సాధారణ వ్యాధి లక్షణాలు తో పాటు ఇతర అవయవాలకి విస్తరించడం వలన కామెర్లు మరియు జ్వరము వస్తున్నాయి నిర్ధారణ అయ్యాక తప్పని సరిగా ఆపరేషన్ చెయ్యాల్సి వస్తుంది అని పేషెంట్ కి వివరించారు. కానీ అంత పెద్ద ఆపరేషన్ చేయుటకు పేషంట్ సాధారణ స్థితి సరిగా లేదు, రక్త హీనత మరియు ఊపిరితిత్తుల సమస్యలు కూడా వుండటం వలన 2 పాకెట్స్ రక్తం ఎక్కించి శ్వాస సమస్య తగ్గిన తరువాత, మత్తు డాక్టర్ల సహకారంతో వై కిరణ్ చాలా చాకచక్యం గా నూతన పద్ధతి లో సుమారు 10 లక్షల రూపాయలు ఆపరేషన్ ను చాలా తక్కువ సమయంలో విజయవంతం గా పూర్తి చేశారు.ఆపరేషన్ తరువాత పేషెంట్ ను సుమారు 30 రోజుల పాటు హాస్పిటల్ లో కిరణ్ మరియు వారి బృందం నిరంతరం పరివేక్షిస్తూ ఈ రోజు పేషంట్ ను పూర్తి ఆరోగ్యం తో ఇంటికి పంపిస్తున్నారు . గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ వారి సహకారంతో డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య సేవ కింద ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు సూపర్నెంట్ పేషెంట్ కి మరియు సర్జరీ డాక్టర్ బృందం కి అభినందనలు తెలియజేశారుసర్జరీ బృందం ప్రొఫెసర్ డా కిరణ కుమార్డా నాగ సంతోష్ కుమార్ డా సాదిక్ బాషా డా వేణు గోపాల్ డా మేఘన డా అవిన్దా హరిమత్తు డాక్టర్ల విభాగండా పోలయ్య డా శాంసన్ డా శ్వేత డా ప్రసాద్ డా హనుమంత్ రావ్ నర్సింగ్ సిబ్బందిరాజ్య లక్ష్మి

# సేవకు అంకితభావం అమ్ములు రాజేష్ గారి ఆశీర్వాదం



పొదిలి ( జనం రిపోర్టర్ ): మానవతా విలువలతో నిండి, నిరుపేదలకు భోజనం పంచి, ఆపద్బాంధవులుగా నిలుస్తూ "దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్" నిర్వహిస్తున్న "మేము సైతం" కార్యక్రమం ఈనాటికీ సజావుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో, ప్రతి నెలా పేదవారికి ఆహారం అందించడం ద్వారా, ఆకలితో బాధపడుతున్న వారికి భరోసా కల్పిస్తూ వస్తున్నారు.ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన స్ఫూర్తి అమ్ములు రాజేష్ గారు. అమ్ములు రాజేష్ గారు, తమ ఆత్మీయతతో, ప్రేమతో ప్రతి మనిషిని హత్తుకుంటూ, ప్రతి ఒక్కరి కడుపు నిండాలనే తపనతో ముందుకు సాగుతున్నారు. "ఆడవారు కేవలం ఇల్లు కాపాడటమే కాదు, సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారు" అన్న ఉద్దేశాన్ని నిజం చేస్తున్నది ఆమె సేవా శక్తి."మేము సైతం" ద్వారా ఆమె ప్రతినెలా పేదవారికి అందించే భోజనపు ప్యాకెట్లలో, కేవలం ఆహారం మాత్రమే కాదు %-% ప్రేమ, ఆదరణ, ఆదర్శం కూడా నింపబడివుంటుంది. అన్నమిచ్చే ఆత్మీయత కంటే గొప్ప దానం మరొకటి ఉండదు. ఆ దాతృత్వం అమ్ములు రాజేష్ గారిని ప్రత్యేకంగా నిలుపుతోంది.సమాజానికి, సమాజంలోని ప్రతి ఆత్మకు ఆహారమే కాదు ఆదరణ, ఆశీర్వాదం, ఆత్మస్థైర్యం కూడా అందించాలనే ఆమె సంకల్పం

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ఏఐ సైన్స్ ఫిక్షన్ కాదు.. దాని చుట్టూనే యావత్ ప్రపంచం

## (విశ్లేషణ)

"ఏఐ ని పిలవడం అంటే పిశాచాన్ని పిలిచినట్టే" అని ఎలాన్ మస్క్ అన్నప్పుడు, అతని హెచ్చరిక మన భవిష్యత్తుపై ఒక తీవ్ర మైన ప్రభావాన్ని చూపింది. కానీ ఈ హెచ్చరికలను లక్ష్యపెట్టకుండా ఏఐ అనే శక్తి ఇప్పటికీ మానవాళిని ఆకర్షిస్తూ ముందుకు దూసుకుపోతోంది. మన ఫోన్‌లోని వాయిస్ అసిస్టెంట్ల నుంచి, డ్రైవర్ లేకుండా నడిచే కార్ల వరకూ, ఈ ఏఐ సైన్స్ ఫిక్షన్ కాదని స్పష్ట మైంది. గూగుల్, ఫేస్‌బుక్ వంటి "డేటా ఆధారిత" దిగ్గజ సంస్థలు ఈ రంగంలో మరింత వేగంగా దూసుకుపోతున్నాయి. ఈ వేగవంతమైన మార్పును అర్థం చేసుకోవడానికి మనం కొత్త రకమైన అక్షరాస్యతను, అంటే " ఏఐ లిటరసీ"ని మన పాఠశాలల్లో, ఉన్నత విద్యాసంస్థల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పుడు ఏఐని ఉపయోగించని రంగం అంటూ ఏదీ లేదు. విద్యా, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, క్రీడలు, సంగీతం, వినోదం, రవాణా, ఆటోమొబైల్, యుద్ధ రంగం ఇలా అన్ని చోట్లా కృత్రిమ మేధ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఇకపై ఏఐ వాడకం గురించి తెలియని వారు అనాగరిక జనాభాలో చేరిపోతారు. ఏఐ లిటరసీ అత్యవసరం! ఏఐ అంటే కేవలం యంత్రాలు పని చేయడమే కాదు. అవి మానవ బుద్ధిని అనుకరిస్తూ, నేర్చుకుంటూ, సమస్యలను పరిష్కరిస్తూ పని చేస్తాయి. ఎలాన్ ట్యూరింగ్ నమూనాలో మానవులతో సమానంగా మాట్లాడగల చాట్‌బాట్లు, సమర్థంగా లక్ష్యాలను చేరుకునే రేషనల్ ఏజెంట్లు మొదలైనవి అన్నీ ఏఐ పరిమితులను విస్తరించాయి. కానీ ఈ శక్తి అనేక సవాళ్లను కూడా తీసుకొచ్చింది. ఓపెన్ ఏఐ 03, గూగుల్ జెమిని – 2.5 వంటి తాజా మోడల్స్ నూతన దిశగా దూసుకుపోతున్నాయి. వెబ్‌లో తాము శోధించి, కోడ్ రాసి, గ్రాఫ్‌లు రూపొందించి, వివిధ మాధ్యమాలను కలిపి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏఐ లిటరసీ మనకు అత్యవసరం. ఇది కేవలం టెక్నాలజీని ఉపయోగించడమే కాదు. దాని వెనుకున్న విధానాలను కూడా అర్థం చేసుకోవడం. వాటి పరిమితులను గుర్తించడం కూడా అవసరమే. కనుక, ఏఐ సామాజిక ప్రభావాలను, మానవ హక్కులపై దాని ప్రభావాన్ని విశ్లేషించ గలగడం కూడా ముఖ్యమే. వ్యక్తిగత డేటా భద్రత, సమాచారం వాస్తవికత, నైతికత ఇవి అన్నీ ఈ అక్షరాస్యతలో ఇమిడి ఉన్న భాగాలే.. ఏఐ చుట్టూ యావత్ ప్రపంచంఇప్పుడు ప్రపంచం మొత్తం ఈ కృత్రిమ మేధ చుట్టూ తిరుగుతోంది. ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన దేశాలన్నీ తమ జాతీయ విద్యా విధానంలో ఏఐ నైపుణ్యాలను తమ విద్యార్థులకు నేర్పించే పనిలో పడ్డారు. భవిష్యత్ విద్యా వ్యూహాల్లో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి. యునెస్కో, ఐ.ఎఫ్.ఎల్.ఏ వంటి సంస్థలు కూడా ఏఐని అర్థం చేసుకునే సామర్థ్యాలను తమ దేశ ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని ప్రణాళికలు వేస్తున్నాయి. మూడవ ప్రపంచ దేశాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి దేశాలు కూడా ఈ మార్గాలను వేగంగా అనుసరించే పనిలో నిమగ్నమై ఉన్నాయి. అయితే ఈ కార్యక్రమాలలో లైబ్రరీలు కీలక పాత్ర పోషిస్తాయి. డేటా నిర్వహణలో, సమాచార సేకరణ పరిజ్ఞానంలో నిపుణులైన లైబ్రేరియన్లు సామాజికంగా బాధ్యతగల ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడంలో మార్గనిర్దేశకులవుతారు. ఫేక్ న్యూస్‌ను నివారించటం, "ఆల్గోరిథమిక్ బైయాస్" వంటి సమస్యలను ప్రజలకు వివరించి, వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటంలో గ్రంథాలయాలు సమర్థవంతంగా ఉపయోగపడతాయి. ఏఐ శాపం కాదు.. శ్రేయోమార్గం ఇప్పుడు ఏఐ మానవునికి నమ్మదగిన సహచరిగా మారుతోంది. ఇది సాధారణ పరికరంగా కాకుండా, సమాచారాన్ని విశ్లేషించి, దాని ఆధారంగా చర్యలు తీసుకునే శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఇలాంటి శక్తిని సమర్థవంతంగా, నైతికంగా ఉపయోగించాలంటే, మనం కృత్రిమ మేధ అక్ష రాస్యతను కొత్త తరానికి మూలాధారంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు మాత్రమే మనం ఈ శక్తిని శాపంగా కాక, శ్రేయస్కర మార్గంగా మార్చగలుగుతాం.

# ఆపరేషన్ సిందూర్‌లో మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర పోషించింది: రాజ్‌నాథ్ సింగ్




ఆపరేషన్ సిందూర్ సమయంలో మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర పోషించిందని కేంద్ర రక్షణా శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూషన్ మోడల్ ద్వారా, ప్రైవేట్ రంగానికి మొదటిసారిగా ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు మెగా డిఫెన్స్ ప్రాజెక్ట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని, ఇది స్వదేశీ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ వార్షిక వ్యాపార సదస్సు ప్రారంభ ప్లీనరీలో రాజ్‌నాథ్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో 5వ తరం యుద్ధ విమానాలను నిర్మించడానికి ఉద్దేశించిన ఎఎంసిఏ కార్యక్రమానికి అమలు నమూనాను ఒక సాహసోపేతమైన, నిర్ణయాత్మక అడుగుగా మంత్రి అభివర్ణించారు. ఎఎంసిఏ ప్రాజెక్ట్ కింద ఐదు నమూనాలను అభివృద్ధి చేయాలనేది ప్రణాళిక, దీని తరువాత సిరీస్ ఉత్పత్తి జరుగుతుంది. ఇది మేక్-ఇన్-ఇండియా కార్యక్రమం చరిత్రలో కీలకమైన మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మేక్-ఇన్-ఇండియా విజయాన్ని ప్రస్తావిస్తూ.. దేశం తన స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోకపోతే పాకిస్తాన్, పీఓకేలలో ఉగ్రవాదంపై భారత సాయుధ దళాలు సమర్థవంతమైన చర్య తీసుకోలేకపోయేవని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పీఓకే భారతదేశంలో భాగమని, భౌగోళికంగా, రాజకీయంగా విడిపోయిన ప్రజలు ముందుగానే లేదా తరువాత స్వచ్ఛందంగా భారతదేశానికి తిరిగి వస్తారని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే సంకల్పానికి కట్టుబడి ఉంది. పీఓకేలోని చాలా మందికి భారతదేశంతో లోతైన సంబంధం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. విధాన స్పష్టత, స్వదేశీకరణ, ఆర్థిక స్థితిస్థాపకత, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి ప్రాధాన్యత ఇచ్చిందని, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, తయారీదారులు ఈ జాతీయ లక్ష్యంలో బలమైన భాగస్వాములుగా మారినప్పుడే ఈ ప్రయత్నాల విజయం సాధించగలమని మంత్రి అన్నారు. కంపెనీలు స్వప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని కోరారు. మోదీ నాయకత్వంలో ఇండియా నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఇది చాలా గర్వకారణమని అన్నారు. నేడు, భారతదేశం రక్షణ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే దేశం మాత్రమే కాదు, ఉత్పత్తిదారు, ఎగుమతిదారుగా కూడా మారింది. అత్యాధునిక రక్షణ వ్యవస్థల కోసం ప్రపంచం మనల్ని సంప్రదించినప్పుడు, అది కేవలం మార్కెట్ సూచన కాదు, మన సామర్థ్యానికి గౌరవం అని ఆయన అన్నారు. 10-11 సంవత్సరాల క్రితం, మన రక్షణ ఉత్పత్తి సుమారు రూ. 43,000 కోట్లు. నేడు ఇది రూ. 1,46,000 కోట్ల రికార్డును దాటింది. నేడు భారత్ యుద్ధ విమానాలు, క్షిపణి వ్యవస్థలను ఉత్పత్తి చేయడమే కాకుండా, నూతన యుద్ధ సాంకేతికతకు కూడా సిద్ధమవుతోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపి సింగ్, రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, రక్షణ శాఖ కార్యదర్శి ఆర్ అండ్ డి, డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్, ఆర్మీ స్టాఫ్ వైస్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎన్ఎస్ రాజా సుబ్రమణి పాల్గొన్నారు.

## దాడి చేద్దామని ప్లాన్ చేశాం.. కానీ..
## భారత్ ముందే బ్రహ్మోస్ మిసైళ్లను ప్రయోగించింది.. పాక్ ప్రధాని ఏమన్నారంటే..




ఊపర్ షేర్వాణీ..అందర్ పరేషానీ.. ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సత్తాను చవి చూసిన పాకిస్థాన్‌కు ఇంకా చెమటలు పడుతూనే ఉన్నాయి. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టుగా భారత్‌పై విషప్రచారానికి తెరలేపాడు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్.. తోకలాగా ఆర్మీ చీఫ్‌ను మునీర్ వెంటేసేకుని వెళ్లి అజార్ బైజాన్‌లో మొసలికన్నీరు కార్చారు. భారత్ దౌత్యవ్యూహంతో ఇప్పటికే పాక్ అంతర్జాతీయంగా ఏకాకిగా మారింది. టర్కీ, అజర్ బైజాన్, ఇరాన్ మాత్రమే పాక్‌కు మద్దతుగా నిలిచాయి. అజార్‌బైజాన్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడిన షాబాద్.. భారత్ పై తామే ముందు దాడి చేద్దామనుకున్నామని.. కానీ తమ కన్నా ముందే భారత్ బ్రహ్మోస్ మిస్పైల్స్‌తో తమపై దాడి చేసిందన్నారు. నమాజ్ తర్వాత దాడి చేద్దామనుకుంటే.. భారత్ ముందే దాడి చేసిందన్నారు. రావల్పిండి సహా అనేక కీలక ప్రాంతాల్లో భారత్ చేసిన దాడుల్లో తీవ్ర నష్టం జరిగిందన్నారు. కానీ భారత్ బాగా రాబడి పెరిగిందని, ఎన్నో ఆయుధాలను సమకూర్చుకుందన్నారు. భారత్ దాడుల గురించి తమ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ తనకు చెప్పారన్నారు షాబాజ్. భారత్ దాడుల వల్ల పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరగడమే కాకుండా ఇరుదేశాల మధ్య ఘర్షణను మరింత పెంచిందన్నారు. భారత్ దాడి చేసిన టైమ్‌లో తమ దేశాన్ని కాపాడుకోవడం మినహా మరే మార్గంలేదన్నాడు. పోరు నష్టమన్న మునీర్ సలహా మేరకు తాను కాల్పుల విరమణకు అంగీకరించారని కలరింగ్ ఇచ్చాడాయన . అంతేకాదు చేతులు కాలక ఆకులు పట్టుకున్నట్టు.. పహాల్గామ్ ఉగ్రదాడిపై ఇన్ని రోజుల తరువాత స్పందించాడు పాక్ ప్రధాని. అలా జరిగి ఉండాల్సింది కాదంటూ పేర్కొన్నారు. పైన షర్వాణీ వేసుకున్నా లోపల బాగా పరేషాన్ అయినట్టుడున్నాడు మాటమాటకీ మునీర్ .. మునీర్ అంటూ ఆర్మీ ఛీఫ్ పేరును పలవరించాడు షాబాష్ షరీఫ్. అజార్‌బైజాన్‌లో ఆ ఇద్దరి వాలకం, గెలవలేక మద్దెల ఓడిందన్నట్టుగా ఉందనే కామెంట్లు హోరెత్తాయి. తామే ముందు దాడి చేయాలనుకుని చెప్పడం బకరా గాంభీర్యం. ఘర్షణలు పెరగకూడదని కాల్పుల విరమణకు అంగీకారించామని చెప్పడం మిలియనీయమ్ జోక్ అంటున్నారు నెట్‌జన్స్. ఆర్థిక సంక్షోభంతో పాక్ పీకల్లోతు కష్టాల్లో వుంది. నాలుగు రాళ్లు వస్తాయనే ఆశతో విదేశాల బాటపట్టారు పాక్ ప్రధాని షాబాజ్, ఆర్మీ చీఫ్ మునీర్. ఆర్థిక సాయం కోసం పాకులాటతో పాటు భారత్ అంటే ఎంత భయం వుందో పాక్ ప్రధాని మాటల్లో స్పష్టమైందని, పేరులో తప్ప ఆయన తీరు షరీఫ్‌లా లేదనే చర్చ నడుస్తోంది పబ్లిక్ డొమైన్‌లో. సింపుల్‌గా చెప్పాలంటే పాక్ ప్రధాని తంటాలన్నీ బీక్ మాంగ్నే కే లీయే అని అర్థమవుతోందనేది మరో చర్చ.

# రక్షణ వ్యవస్థలో 4వ బలమైన శక్తిగా భారత్



అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన పదునైన ఆయుధాలు, మన త్రివిధ దళాల అత్యాధునిక శిక్షణ / అంకితభావం అన్నీ కలిసి నేడు భరతమాతను నాలుగవ అత్యంత శక్తివంతమైన దేశంగా మనల్ని సగర్వంగా నిలి పాయి. భూతలం, సముద్ర ఉపరితలం, గాలిలోనూ అత్యంత శక్తివంతమైన త్రివిధ సాయుధాల దళాలు మన సొంతం. భారత మిలటరీలో 1.45 మిలియన్ల యాక్టివ్ సైనికులు, 1.15 మిలియన్ల రిజర్వ్ రక్షణ బలగాలు, 2,229 ఎయిర్‌క్రాఫ్టులు, 4,201 యుద్ధ ట్యాంకులు, స్వదేశీ తేజాస్/ అర్జున్ లాంటి 'మేక్ ఇన్ ఇండియా' ట్యాంకులతో కూడిన ఆయుధ సం పత్తి, నిరంతరం దేశ రక్షణలో సిద్ధంగా ఉన్నాయి, భారతాన్ని అభేద్యమైన దేశంగా నిలుపుతున్నాయి.

### గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ ప్రకారం..

"గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్-2025" ప్రకారం, 145 దేశాల మిలటరీ పవర్ ఆధార జాబితాలో భారత్ 4వ స్థానంలో ఉన్నట్లు నిర్ణయించారు. రక్షణ శాఖలో సుశిక్షితులైన త్రివిధ బలగాల సంఖ్య, అణ్వాయుధ సామర్థ్యం, స్వదేశీ ఆయుధ పరిజ్ఞానం, అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, దేశ ఆర్థిక పరిస్థితి, సహజ భౌగోళిక స్థానం, రక్షణశాఖ బడ్జెట్, లాజిస్టిక్స్ అండ్ ఇండస్ట్రియల్ సామర్థ్యం, అందు బాటులో ఉన్న విలువైన సహజ వనరులు లాంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్-2025ను రూపొందించారు. నేడు అమెరికా, రష్యా, చైనా తర్వాత 4వ అత్యంత బలమైన శక్తి గల భద్రతా వ్యవస్థగా మన భారత్ నిలిచింది. ఆధునిక టెక్నలాజికల్ ఇన్నోవేషన్లు, సైబర్ వార్‌ఫేర్ సామర్థ్యం, గ్లోబల్ అలియాన్స్, ఆర్థిక ప్రతిష్టత లాంటివి నేడు ఆయా దేశాల రక్షణ దళాల బలానికి కారణం అవుతున్నాయి.

### 4వ బలమైన శక్తిగా..

అతి తక్కువ మిలటరీ సగటు వయస్సు కలిగిన దేశంగా భారత్ ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. అత్యంత బలమైన ఆర్మీ, దేశ అధిక జనాభా, సాయుధ వాహనాలు, రహదారులు, బొగ్గు ఉత్పత్తి, లేబర్ ఫోర్స్ లాంటి వనరులు అత్యధికంగా కలిగిన 2వ దేశంగా భారత్ నిలబడింది. అత్యంత శక్తివంతమైన రక్షణ వ్యవస్థ కలిగిన 4వ దేశంగా భారత్ ధైర్యంగా నిలబడింది. మొబైల్ ఆర్టిలరీ ఫీల్డ్ గన్స్, నావల్ ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్స్ ఫ్లీట్ బలం, పర్చేజ్ పవర్ పారిటీల్లో 3వ స్థానంలో భారత్ నిలుస్తున్నది. మొత్తం మిలటరీ ఎయిర్ క్రాఫ్టులు, ఫైటర్ ఏర్ క్రాఫ్టులు, ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్ క్రాఫ్టులు, హెలికాప్టర్లు, నావల్ వార్‌షిప్ డిస్ట్రాయర్లు, టోటల్ రైల్వే కవరేజ్, డిఫెన్స్ బడ్జెట్ రంగాల్లో ప్రపంచ దేశాల్లో 4వ స్థానంలో ఉన్నది మన భారతం.

### త్రివిధ దళాలు అభేద్యం!

ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఇండియన్ నావల్ సర్వీసులు అత్యంత శక్తివంతమైన ఆయుధాలను, డిఫెన్స్ వ్యవస్థలను కలిగి సైనిక సంఖ్యలో అత్యధిక శక్రివంతమైన దేశంగా నేడు భారత్ ప్రపంచ దేశాల ముందు సగర్వంగా, ఆయుధాలు చేత పట్టుకొని, తలెత్తుకొని, విజయ దరహాసంతో ధైర్యంగా నిలబడుతున్నది. నేడు కొనసాగుతున్న ఆపరేషన్ సిందూర్ తర్వాత పూర్తిస్థాయి యుద్ధమే జరిగితే కొన్ని గంటలు లేదా ఒకటి రెండు రోజుల్లో పాకిస్తాన్ నేలమట్టం కావడం, పీఓకెను తిరిగి మనం స్వాధీనం చేసుకోవడం జరగడం ఖాయమని మన త్రివిధ దళాల బలాలు, బలగాలు రుజువు చేస్తున్నాయి.

## సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కటైన అమలు చేశారా..? అన్ని కట్టు కథలే..!




**అమరావతి,:** కడప జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. జూన్ 4న రాష్ట్ర వ్యాప్తంగా "వెన్నుపోటు దినం"గా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా ఈ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు. జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, స్థానిక అధికారులకు దీనిపై వినతి పత్రాలు సమర్పించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మోసాలకు, కుట్రలకు, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబే అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలను బలహీనపరిచే పని ఆయన ఎప్పుడూ చేస్తారు. ఎన్నికల హామీలు అన్ని అబద్ధాలు. సూపర్ సిక్స్ అని చెప్పిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను బయపెట్టి, బెదిరించి మహానాడుకి తరలించారు. ఇది మహానాడు కాదు.. అబ్బా కొడుకుల డబ్బా నాడు అంటూ ఘాటుగా స్పందించారు. ప్రజలకు ఏమీ మేలు చేయలేదు.. కేవలం జగన్ భజన తప్ప ఫలితాలేమీ లేవు.. కొత్తగా 'ఆరు శాసనాలు' అనే పేరుతో మరోసారి కట్టు కథలు వినిపిస్తున్నారని విమర్శించారు. అలాగే ఇతర నాయకులతో పోలిస్తే వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్ నాయకత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించడంలో మహానేత వైఎస్సార్ పాత్రను మరువలేం. తర్వాత ఆ స్థాయిని జగన్ అందుకున్నారు. కానీ, చంద్రబాబుని చెప్పుకుంటే ఒక్క మంచి పథకం కూడా గుర్తుకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఈ సమావేశం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలతో పాటు, జూన్ 4న జరగబోయే నిరసన కార్యక్రమాలకు రంగం సిద్ధం చేసినట్లు స్పష్టం చేసింది.

## "అలా జరిగితే పాకిస్తాన్ 4 భాగాలుగా విడిపోయేది"..



**న్యూఢిల్లీ,:** 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "1971లో మన భారత నేవీ పాకిస్తాన్ రెండుగా విభజించింది, ఆపరేషన్ సిందూర్‌లో నావికాదళం తన పూర్తి బలాన్ని ప్రదర్శించి ఉంటే, పాకిస్తాన్ ఇప్పటికే రెండు కాదు, నాలుగు భాగాలుగా విడిపోయేది" అని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఆపరేషన్ సిందూర్ కేవలం వార్మ్-అప్ మాత్రమే అని పాకిస్తాన్‌ని హెచ్చరించారు. పాక్ ఏదైనా మళ్లీ దుశ్చర్యకు పాల్పడితే, ఈసారి నేవీ కూడా రంగంలోకి దిగుతుందని, అప్పుడు పాకిస్తాన్‌కి ఏం జరుగుతుందో దేవుడికే తెలుసని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ నేవీ చాలా వేగంగా, నిర్ణయాత్మకంగా స్పందించిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన 96 గంటల్లోనే సముద్రంలో మన బలగాలు మోహరించాయని, సర్ఫేజ్ టూ సర్ఫేజ, సర్ఫేజ్ టూ ఎయిర్ మిస్సైళ్లను విజయవంతంగా పరీక్షించామని చెప్పారు. సుదూర లక్ష్యాలను ఖచ్చితత్వంతో దాడులు చేయడం భారతదేశ సంకల్పం, సంసిద్ధతకు స్పష్టమైన సంకేతం అని, ఇది పాకిస్తాన్‌ని రక్షణాత్మక వైఖరిలోకి నెట్టిందని అన్నారు.

## పాకిస్తాన్ వైమానిక స్థావరాలను నిమిషాల్లో నాశనం చేశాం..



**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత దళాలు నిమిషాల్లోనే పాకిస్తాన్ లోని వైమానిక స్థావరాలను నాశనం చేశామని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. ఇది న్యూ ఇండియా అని, భారత్ తన బలాన్ని ప్రదర్శించిందని ప్రధాని శుక్రవారం బీహార్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ అన్నారు. ఉగ్రవాద దాడి మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటామని గతంలో తాను హామీ ఇచ్చానని, ఉగ్రవాద ప్రధాన కార్యాలయాలను ధ్వంసం చేసి వాగ్దానాన్ని నిలబెట్టుకున్నానని చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత బీహార్ గడ్డపై నుంచి నుంచి ప్రధాని మాట్లాడుతూ.. " ఉగ్రవాదులు, వారి మద్దతుదారులు ఎక్కడ ఉన్నా విడిచిపెట్టం, భూమి అంచుల వరకు వేటాడుతాం" అని ప్రకటించారు. "పహల్గామ్ సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత నేను బీహార్‌కు వచ్చాను మరియు ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేస్తామని బీహార్ నేల నుండి దేశానికి హామీ ఇచ్చాను. వారికి ఊహకు అందని శిక్ష విధించబడుతుందని నేను చెప్పాను. ఇప్పుడు నేను బీహార్‌కు తిరిగి వచ్చాను, నా వాగ్దానాన్ని నెరవేర్చాను. పాకిస్తాన్‌లో కూర్చుని మన సోదరీమణుల సిందూరాన్ని నాశనం చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకున్నాం. మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను శిథిలాలుగా మార్చింది. పాకిస్తాన్, ప్రపంచం సిందూర్ శక్తిని చూసింది" అని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, ఉగ్రవాదం తిరిగి తలెత్తడానికి ప్రయత్నించినప్పుడల్లా దానిపై దాడి చేస్తూనే ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. "ఆపరేషన్ సిందూర్‌లో శత్రువులు భారత్ బలాన్ని చూశారు. మన అంబులపొదిలో ఒకే ఒక బాణం ఉందని అర్థం చేసుకోవాలి, ఉగ్రవాదం ముగిసే వరకు ఈ పోరాటం ముగియదు. ఉగ్రవాదం మళ్లీ తలెత్తితే, భారత్ దానిని అణిచివేస్తుంది'' అని ఆయన అన్నారు.

## సింధు జలాలపై పాక్ ఆర్మీ చీఫ్ హెచ్చరిక.. "రెడ్ లైన్" అంటూ..



**న్యూఢిల్లీ,:** పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సింధూ జలాలను ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ నీటి సమస్యపై ఎప్పుడూ రాజీపడదని అన్నారు. ఎందుకంటే, దేశంలో 24 కోట్ల మంది ప్రజల ప్రాథమిక హక్కులతో ఇది ముడిపడి ఉందని చెప్పారు. గురువారం, పాకిస్తాన్‌లోని పలు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్స్, ప్రిన్సిపాల్స్, ఇతర ఉపాధ్యాయులు, విద్యావేత్తలతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ఎప్పటికీ భారత ఆధిపత్యాన్ని అంగీకరించదని చెప్పారు. "పాకిస్తాన్‌కి నీరు అనేది రెడ్ లైన్ అని, 240 మిలియన్ల పాకిస్థానీల ప్రాథమిక హక్కుపై మేము ఎలాంటి రాజీని అనుమతించము" అని అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేయడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బలూచిస్తాన్‌లోని ఉగ్రవాదులకు భారతదేశం మద్దతు ఇస్తుందని, ప్రావిన్స్‌లో అశాంతిలో పాల్గొన్న ఉగ్రవాదులకు బలూచ్‌లతో సంబంధం ఉందని మునీర్ పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత భారత్ 1960 నాటి సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపేసింది. అయితే, ఈ చర్యను పాకిస్తాన్ "యాక్ట్ ఆఫ్ వార్"గా అభివర్ణించింది. సింధూ జలాలపై పాకిస్తాన్ లోని పలువురు నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీ చాలా స్పష్టంగా నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని పాకిస్తాన్‌కి చెప్పాడు. ఉగ్రవాదం ఆపితేనే సింధూ జలాలు వస్తాయని అన్నారు.

# ప్రమాదంలో న్యాయవ్యవస్థ



దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా బలహీనపడింది. ప్రజల ప్రాతినిధ్యం అంతకంతకూ నామ మాత్రంగా మారి పోయింది. అధ్యక్ష తరహా పాలనను బీజేపీ కోరుతున్నదంటే అది నియంతృత్వం నెల కొల్పటానికే. దాని రాజకీయ దృక్పథం సమానత్వానికి, సమాన అవకాశాలకు, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. అధి కారాన్ని అడ్డం పెట్టుకుని గత పదకొండేం డ్లుగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్నది. అందులో భాగమే ఇటీవల కాలంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థపై మోడీ- ఆయన పరివారం దాడి. తమిళనాడు శాసనసభ ఆమోదం పొందిన పది బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవటం సరికాదని, మూడునెల్లలోపు ఏ విషయమైనా తేల్చిచెప్పాలని ఏప్రిల్ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది, ఆ బిల్లులను ఆమో దించింది. 415 పేజీల తీర్పులో సమైక్య స్వభావం గల రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు గరిష్టంగా మూడు నెలల్లోపు ఆమోదించ టమో లేదా తిప్పి పంపిచడమో చేయాలని, అయితే వెనక్కి పంపితే తగిన కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాక గవర్నర్ల వ్యవహార శైలిపై రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించ వచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. వాస్తవానికి దేశ సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగం సమైక్య స్వభావాన్ని , రాష్ట్రాల హక్కులను పరిరక్షిస్తూ తీర్పు ఇచ్చింది. గవర్నర్ చేసిన తప్పులను సరిచేసింది. గవర్నర్లు రాజ్యాంగ సహకార సమైక్య వ్యవస్థను పరిరక్షిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి అలాకాకుండా మొదటి నుండి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మగా మారి రాష్ట్రాల్లో వేరే ప్రభుత్వాలు ఉన్నప్పుడు కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా, రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకోవడం చేస్తున్నారు.1967 తర్వాత అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు అధికారంలోకి రావడంతో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, వనరుల మధ్య తరచూ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా 1983 తర్వాత అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడంతో వివాదాలు మరింత ముదిరాయి. దీంతో కేంద్ర రాష్ట్ర సంబంధాలు పరిశీలించి, మంచి సలహాలు, సమ న్వయం కోసం 1970లో తమిళనాడు ప్రభుత్వం రాజమన్నార్ కమిషన్ వేసింది.1973లో పంజాబ్‌లో అకాలీదళ్ ప్రభుత్వం 1973లో ఆనందపుర సాహెబ్ తీర్మానం చేసింది. ఇందిరాగాంధీ 1983లో సర్కారియా కమిషన్, తర్వాత వాజ్‌పేయి పూంచ్ కమిషన్లు వేశారు. ఈ కమిషన్లు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, ఆదాయ వనరుల పంపిణీపై మంచి సలహాలు, సూచనలిచ్చాయి. కానీ ఇవన్నీ బుట్ట దాఖలయ్యాయి. రాష్ట్రాల్లో గవర్నర్ల మితిమీరిన జోక్యం ఎక్కువైంది. రాష్ట్రపతి పాలన విధించే నిబంధన 356 దుర్వి నియోగమైంది. ఉమ్మడి ఏపీలో అప్పటి గవర్నర్ రామ్‌లాల్ ప్రజాస్వామికంగా ఎన్నికైన ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియ మించారు. అలాగే 1994లో కర్నాటకలో బొమ్మరు ప్రభు త్వాన్ని గవర్నర్ సిఫార్సులతో రాష్ట్రపతి పాలన విధించారు.ఈ పరిణామాలను న్యాయస్థానాలు ఆక్షేపించాయి. గవర్నర్లు రాజ్యాంగబద్ధ అధికారాలను అపహస్యం చేయరాదని ,రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు కాపా డాలని హితవు పలికాయి. ఇక ప్రస్తుత విషయానికొస్తే తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి బిల్లులు అట్టిపెట్టుకోవడంపై కోర్టు తీర్పు వెలువడగానే ఉప రాష్ట్రపతి ధన్కర్ "న్యాయవ్యవస్థ కంటే చట్టసభలే ఎక్కువ అని, రాష్ట్రపతి నిర్ణయాలను కోర్టులు అక్షేపించటం సరికాదని" సుప్రీం కోర్టు తీర్పుపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునిబంధన 142 ప్రకారం పద్నాలుగు అంశాలతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఇదంతా కేంద్రంలోని బీజేపీ సర్కార్ కనుసన్నల్లోనే జరిగిందనేది వాస్తవం! మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్య మూలస్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, చివరకు న్యాయ వ్యవస్థను కూడా తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకే సవాల్ విసరటం, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయాలను ప్రశ్నించడం ముమ్మాటికి సరైనది కాదు. రాష్ట్రపతి ప్రశ్నలపై పరోక్షంగనైనా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవారు స్పందించారు. "మన ప్రజాస్వామ్య దేశంలో ఏ వ్యవస్థ గొప్పది కాదని భారత రాజ్యాంగం మాత్రమే సర్వోన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో కీలక స్తంభాలైన శాసన, కార్యనిర్వాహక ,న్యాయ వ్యవస్థలు మూడు సమానమే"నని అన్నారు. ఈమూడు పరస్పరం గౌరవించు కోవాలని స్పష్టం చేశారు. చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని అయితే అవి రాజ్యాంగ పరిధిలో ఉండాలని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని, రాజ్యాంగమే అత్యున్నతమైనదని తేల్చిచెప్పారు. ఈ విషయం 1973లో కేశవనంద భారతి కేసులో పదమూడు మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం కూడా ఇదే స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కూడా పలు వేది కలపై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ న్యాయమూర్తుల మాటలు ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం సడలకుండా చేశాయనడంలో సందేహం లేదు. ఇక రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలకు న్యాయమూర్తులు తీర్పులోనే సమాధానమిచ్చారు. 2016లో రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై మూడు నెలల కాల పరిమితి విధిస్తూ హోం వ్యవ హారాల శాఖ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ( మెమోరాండం) అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి మూడు నెలల్లోగా ఆమోదించాలనే గడువు ప్రకారం తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ తీర్పు భారత రాజ్యాంగాన్ని, సమైక్య స్ఫూర్తిని , రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాపాడిందని, ఇది ఎంతో ఆదర్శవంతమైన తీర్పు అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తిరుపతిలో ఇటీవల పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రశంసించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాదని న్యాయవ్యవస్థ పైనే రాష్ట్రపతి ప్రశ్నలు సంధిస్తున్న పరిస్థితులు నేడు దేశంలో ఉన్నాయని ఆయన బాధపడ్డారు. రూపంలో ఆది నుండి భారతదేశం ప్రజాస్వామికం కానీ, సారంలో నియంతృత్వంగా ఉంది. మరి ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాంగంపైనే దాడి మొదలు పట్టింది. ఈ పార్టీ మాతృ సంస్థ ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని అంగీకరించదు. సనాతన ధర్మం, మనస్మృతి వీరికి శిరోధార్యం. రాజ్యాంగ ఆశయాలు, విలు వలకు కాషాయ నేతలు కట్టుబడరు. మన రాజ్యాంగ ఆశయాలు, విలువలు ప్రజలకు అందకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు."1950 జనవరి 26 మనం వైరుధ్యాల్లోకి ప్రవేశిస్తున్నాం.రాజకీయాల్లో సమానత్వం కానీ సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని మనం పరిష్కరించకపోతే అసమానత్వంతో బాధ పడుతున్న ప్రజలు ఈవ్యవస్థలను బద్దలు కొడతారు" అని అన్నారు. ఏమైనా బలమైన సామాజిక ఉద్యమాల ద్వారానే రాజ్యాంగ ఆశయాలు, విలువలు, హక్కులు రక్షించబడతాయి.

# ముందస్తు రుతుపవనాలు మేలేనా?



నైరుతి పవనాలు వేగంగా ప్రవేశించడం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువగానే వర్షపాతం ఉంటుందని, వ్యవసాయ రంగానికి అధిక ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నారు. అయితే వ్యవసాయ దిగుబడులు ఒక్క రుతుపవనాలపైనే కాకుండా అనేక అంశాలపై ఆధారపడి ఉంటున్నాయి. వాతావరణ పోకడలో మార్పులు సుదీర్ఘకాల సవాళ్లకు దారితీయవచ్చు. అయితే ఈ సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నెలవారీ బులెటిన్‌లో వెలువడిన పరిశోధన నివేదిక వాతావరణ క్రమ రాహిత్యాలు సాధారణ స్థాయిల నుంచి వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో ఎలా విచలనం కలిగిస్తాయో వెల్లడించింది. వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా కూరగాయల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగే అవకాశం ఉంటుందని నివేదిక అంచనా వేసింది. 2014 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు లభించిన డేటా ఉపయోగించి ఆహార ధరల్లో నిలకడ ఉండదని, ముఖ్యంగా ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ఫలితంగా సరఫరా అస్తవ్యస్తంతో కూరగాయల ధరలు బాగా పెరిగిపోతాయని పేర్కొంది. వర్షపాతం మార్పుల కన్నా ఉష్ణోగ్రతల మార్పులే తీవ్ర ప్రభావం చూపిస్తాయి. వాస్తవ అంచనా ప్రకారం ఒక యూనిట్ ఉష్ణోగ్రత పెరిగితే వెజిటబుల్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) 1.3% వంతున నెలనెలా పెరిగిపోతుంది. అలాగే వర్షపాతంలో ఒక యూనిట్ పెరిగితే సిపిఐ 1.24 శాతం పెరిగిపోతుంది. 2022 నుంచి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఉష్ణోగ్రత విఘాతాలు పంటలు పెరిగే కీలక సమయాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు అంతగా నిల్వ ఉండని ఆహార పంటలపై వ్యతిరేక ప్రభావాన్ని చూపించాయని ఈ ఏడాది ఎకనామిక్ సర్వే కూడా స్పష్టం చేసింది. తృణధాన్యాలు, పప్పుధాన్యాలకు భిన్నంగా కూరగాయల దిగుబడుల కాలం తక్కువగా ఉంటుంది. అకస్మాత్తుగా వాతావరణంలో తేడాలు కనిపిస్తే అత్యంత దుర్బల పరిస్థితిని ఎదుర్కొంటాయి. వడగాడ్పులు పెరిగితే అత్యధిక ఉష్ణోగ్రతలతో పంటలకు నీటి ఒత్తిడి పెరిగి దిగుబడులు తగ్గుతాయి. ఈలోగా అకాల వర్షాలు, వరదలు, కోతకు వచ్చే పంటలకు విపరీత నష్టాన్ని కలిగిస్తాయి. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు ఎదురై పంటలకు విపరీత నష్టాలు సంభవిస్తుంటాయి. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు సంబంధించి ఆహార ఉప పంటలలో కూరగాయల అధిక ధరలు తక్షణం ద్రవ్యోల్బణం అధికస్థాయిలో పెరిగిపోడానికి దారితీస్తుంది. ఉదాహరణకు ఎల్‌నినో సంవత్సరంగా గుర్తింపబడిన 202324 లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై అస్థిర వర్షపాతం సంభవించింది. దాంతో దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయాల దిగుబడి బాగా తగ్గిపోయింది. అత్యంత అవసరాలైన టొమాటో, ఉల్లి, వెల్లుల్లి ధరల్లో అధిక ద్రవ్యోల్బణం కనిపించింది. పండ్ల దిగుబడి బాగా ఉన్నా తోటల ఉత్పత్తులపై ఈ ప్రభావం పడింది. ప్రపంచం మొత్తంమీద కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో భారత్ రెండోస్థానం వహిస్తోంది. గత కొన్నేళ్లుగా ఉద్యానవనాలు, తోటల దిగుబడులు నిదానంగా పెరుగుతున్నాయి. అయితే వాతావరణ మార్పులతో అకస్మాత్తుగా ఉత్పత్తి దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. ఇది చివరకు వినియోగదారులను ఆశాభంగం కలిగించడమే కాక, ముఖ్యంగా చిన్నతరహా, సామాన్య రైతుల ఆదాయం కూడా తగ్గిపోతోంది. అసమాన ప్రకృతి స్వభావం వల్లనే ధరల్లో నిలకడ లేకుండా పోతోంది. పరిస్థితులు సాధారణమైనా ధరలు తగ్గడం లేదు. విచ్ఛిన్నమైన సరఫరా గొలుసులు, పంట తర్వాత అధిక నష్టాలు, కోల్డ్ స్టోరేజి సామర్థం తగినంతగా లేకపోవడం ఈ దుర్బలత్వానికి కారణమని చెప్పవచ్చు. అందువల్ల ఈ సమస్యల పరిష్కారానికి అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే పంట రకాలను స్వీకరించవలసి ఉంది. అలాగే అత్యధిక వేడిని, కరువును తట్టుకునే కూరగాయల రకాలను విస్తరింప చేయాలి. ఈ మేరకు అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ సహకారం తీసుకోవాలి. తెగుళ్లను తట్టుకునే, వాతావరణ మార్పులను ఎదుర్కొని నిలబడగలిగే అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలపై జాతీయ మిషన్ పరిశోధనలు సాగిస్తోంది. దీనివల్ల ఆహార భద్రత లభిస్తుంది.ఈ జాతీయ మిషన్ కోసం 202526 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని అత్యధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులు స్వీకరించడం ఎంతో అవసరం. దీంతోపాటు మార్కెట్ అనుసంధానం, రవాణా, నిల్వకు తగిన గిడ్డంగులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ఇవన్నీ విస్తృతం చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో సేద్యంలో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ వంటి దేశాలు అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నాయి. ఈ దేశాలు అనుసరిస్తున్న గ్రీన్‌హౌస్ కూరగాయల సాగును అమలు చేస్తున్నాయి. ఇటువంటి అత్యంత ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. గ్రీన్‌హౌస్ అనేది పండ్లు, కూరగాయలకు రక్షణ కల్పించే గాజు లేదా ప్లాస్టిక్‌తో కూడిన అపారదర్శక బాహ్యకవచం. ఇది మొక్కల పెరుగుదలకు దోహదం చేసే, పర్యావరణ ప్రమాదాలనైనా నియంత్రిం చే రక్షిత ప్రదేశం. క్రిమికీటకాల నుండి, తెగుళ్ల నుండి ఈ గ్రీన్ హౌస్ పద్ధతిలో రక్షణ లభిస్తుంది. అలాగే భారీ వర్షాల నుండి, పెనుగాలుల నుండి కవచంలా గ్రీన్‌హౌస్ సీలింగ్ కాపాడుతుంది. ఇటువంటి ఆధునిక విధానాల వల్ల వాతావరణ ప్రతికూలతలు తేలికవుతాయి. ఏడాది పొడుగునా నికరమైన దిగుబడులు వస్తాయి. చివరకు ధరలు నిలకడగా ఉండి వినియోగదారుల సంక్షేమంతోపాటు రైతుల ఆదాయానికి కూడా భద్రత లభిస్తుంది. వ్యవసాయం లాభసాటిగా సాగాలంటే గ్రీన్‌హౌస్, హైడ్రోపోనిక్, ఆక్వాపోనిక్ వ్యవసాయం వంటి ఆధునిక పద్ధతులను మనదేశంలో అవలంబించడం ఎంతైనా అవసరం.

# జి.ఒ నెం. 3ను పునరుద్ధరించాలి



ఆదివాసీ సమాజాన్ని, ఆదివాసీ అస్తిత్వాన్ని, ఆదివాసీ ఆత్మగౌరవాన్ని అంతం చేసేందుకు ఏజెన్సీలోకి వలసవాదులు, గిరిజనేతరులు క్రమక్రమంగా ఏజెన్సీ హక్కులు, చట్టాలను కాలరాస్తూ అన్ని విధాలుగా కొల్లగొడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు దక్కవలసిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సైతం ఆక్రమిస్తూ ఆదివాసుల నోటి దగ్గర ఉన్న కూడు కూడా లాక్కుంటున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఏజెన్సీ 5వ షెడ్యూల్ భూభాగంలో అడవి బిడ్డల హక్కులను, భూములను, రిజర్వేషన్లను దర్జాగా అనుభవిస్తున్నారు. ఏజెన్సీలో జి.ఒ నెం. 3 సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టును ఆశ్రయించి సామాజిక న్యాయాన్ని సమాధి చేశారు. ఆదివాసులు, అడవి బిడ్డలు నాగరికత సమాజానికి దూరంగా జీవిస్తూ అనుక్షణం దినదిన గండంగా తమ మనుగడ కోసం, అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆనాటి ఆదివాసీల పోరాటాలను చూసి చలించిపోయి ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. 1986 సంవత్సరంలో జి.ఒ నెం. 275ను జారీ చేశారు. ఆదివాసీ, అడవి బిడ్డలకు 100% రిజర్వేషన్ అవకాశాన్ని కల్పిస్తూ మరో 18 జిఒలను కూడా జారీ చేశారు. నేటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఏజెన్సీ టీచర్లు, విఆర్ఒ, విఆర్‌ఏ, ఎఎన్‌ఎం, హెల్త్ అసిస్టెంట్లు, డిప్యూటీ సర్వేయర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఫారెస్ట్ ఆఫీసర్లు, పోలీస్ శాఖ, ఆశ్రమ పాఠశాల అసిస్టెంట్లు, వంట మనిషి, కమాటీ, వాచ్‌మెన్, స్వీపర్లు వివిధ ఉద్యోగాల్లో సుమారు 50 వేల మంది ఆనాటి ఆదివాసీ నిరుద్యోగ యువత ఉద్యోగాల ద్వారా లబ్ధి పొందారు. 1998వ సంవత్సరంలో జి.ఒ నెం. 275ను కొందరు వలసవాద గిరిజనేతరులు అక్రమంగా చట్టవిరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి రద్దు చేయించారు. 1998లో గిరిజన సంక్షేమ పరిషత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 275 జిఒను పునరుద్ధరించాలని ఆదివాసీ సమాజం ఉవ్వెత్తున ఉద్యమాలను ఉధృతం చేశారు. ఆ ఉద్యమాలను చూసిన ఆదివాసులపై అభిమానంతో ఆనాటి జిల్లా కలెక్టర్ గిరిధర్ 275 జిఒ స్థానంలో మరో జిఒను రూపొందించాలని గిరిజన సంక్షేమ శాఖకు సిఫార్స్ చేశాడు. కలెక్టర్ సిఫారసులను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ 275 జిఒ స్థానంలోనే జి.ఒ నెం. 3ను 10-జనవరి- 2000 సంవత్సరం జారీ చేసింది. ఆదివాసీ సమాజంలో ఆదివాసులకు, ఆదివాసులచే విద్యని బోధించడం, నిరుద్యోగాన్ని తొలగించడం ముఖ్యఉద్దేశం. కానీ ఆచరణలో వలసవాదులైన లంబాడీలకే అత్యధిక ఉద్యోగాలు పొందిన చరిత్ర సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. ఫలితంగా ఆదివాసీ సమాజంలో ఉపాధి, ఉద్యోగాలు ఇక పగటి కలగానే మారే అవకాశం ఉంది. ఆదివాసులకు 100% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నప్పటికీ సగం చట్టవిరుద్ధంగా వలస వచ్చిన లంబాడీలు దోచుకున్నారు. ఏమాత్రం ఆదివాసులకు ఉపాధి, ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 (2) ప్రకారం వలసవాదులు, గిరిజనేతరులు ఏజెన్సీలో నివసించడానికి అవకాశం లేనప్పుడు అదే ఏజెన్సీలో ఉద్యోగాలు ఎలా చేస్తారో? ఆదివాసులకు ప్రస్తుతం పాలిస్తున్న రాజకీయ పార్టీలు, న్యాయస్థానాలు సమాధానం చెప్పాలి. సుప్రీం కోర్టు సమత జడ్జిమెంట్‌లో ఏజెన్సీలో కూడా ప్రభుత్వాన్ని గిరిజనేతరుడు గానే చూడాలని తీర్పు వెలువరించిన విషయం మర్చిపోయారా..? 2001న జి.ఒ నెం. 3 నీ సమర్థిస్తూ హైకోర్టు ఫుల్ బెంచ్ జడ్జిమెంట్ ఆదివాసులు కనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్‌ను సుప్రీం కోర్టులో గిరిజనేతరులైన బోడ వెంకటేశ్వర్లు, లీలా ప్రసాదులు సవాల్ చేశారు. 2002 సంవత్సరంలో జరిగిన సుప్రీం కోర్టు వాదనలు గిరిజనేతరులకు స్టే ఇచ్చుటకు నిరాకరించింది. సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలాలు చేయడం వల్ల 2000 సంవత్సరం నుండి 2008 వరకు ఏజెన్సీ డీఎస్సీలను యధావిధిగా కొనసాగించారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో 9 జిల్లాలలో సుమారు 2000 వేలకుపైగా ఆదివాసులు ఉపాధ్యాయులుగా నియామకాలు పొందారు. అనంతరం వలసవాదులు, గిరిజనేతరులు కుట్రలు కుయుక్తాలతో జి.ఒ నెం. 3 ను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తే సుప్రీం కోర్టు 22 ఏప్రిల్ 2020న రద్దు చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అందనంత దూరంగా అడవులకు పరిమితం చేసింది. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ హక్కుల కోసం.. ఆత్మగౌరవం కోసం ఆదివాసీ ప్రజలు ఆగ్రహంతో అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో మా ఊర్లో మా రాజ్యం మా ఉద్యోగాలు మాకే కావాలి అంటూ ఆదివాసీ ఐక్య సంఘాల జెఎసి, ఆదివాసీ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీల ఆధ్వర్యంలో మన్యంలో మరో పోరాటానికి సిద్ధమయ్యారు. బందులు, రాస్తా రోకోలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, రైల్ రోకోలతో ఉద్యమ ఆగ్రహ జ్వాలలు అలుముకున్నాయి. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని స్థానిక ఆదివాసులకే ఉద్యోగా అవకాశాలు కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాదు సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పాటిస్తూనే రద్దు అయిన జి.ఒ నం:3ను పునరుద్ధరించేందుకు చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డగా చొరవ తీసుకొని తమ ఆదివాసీ బిడ్డల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అటు ప్రభుత్వం, ఇటు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి తెలంగాణలో జి.ఒ నెం. 3కు పునర్జీవం పొయ్యాలని ఆదివాసీ నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, ఆదివాసీ సమాజం కోరుకుంటుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com